
ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

మంగళవారం 19, నవంబర్ 2024 16 పేజీలు



## అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వర శివాలయంలో ప్రత్యేక పూజలు

2వ పేజీలో...

శోభాయమానంగా గోదావరి నది హారతి





2వ పేజీలో...

## సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలి

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ప్రజావాణిలో వినతులను స్వీకరించిన జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్‌లు

సింగరేణిలో కార్బన్ డయాక్సైడ్ నుండి మిథనాల్ తయారీ..

# ప్లాంట్ ఏర్పాటు

## దేశంలోనే తొలి ప్రయోగాత్మక ప్లాంట్

రోజుకు 500 కేజీల కార్బన్ డయాక్సైడ్ నుండి 180 కేజీల మిథనాల్ తయారీ

కోల్ ఇండియా, ప్రైవేట్ సంస్థలతో కలిసి ఏర్పాటు ప్రయోగం

సఫలం అయితే భారీ మిథనాల్ యూనిట్ స్థాపనకు సంసిద్ధం

డిసెంబరు 31 నాటికి పూర్తి : సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్

కొత్తగూడెం - ప్రభాతవార్త: పర్యావరణహిత చర్యలకు పెట్టింది పేరుగా ఉన్న సింగరేణి సంస్థ మరో వినూత్న వ్యాపార విస్తరణ ఆవిష్కరణకు రంగం సిద్ధమైంది. దేశంలోనే మొట్టమొదటిసారిగా కార్బన్ డయాక్సైడ్ వాయువు నుంచి మిథనాల్ ను ఉత్పత్తి చేసే ప్రయోగాత్మక ప్లాంటును సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం ఆధారంగా కంపెనీ ఏర్పాటు చేస్తోంది. సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలో బొగ్గును మండించగా వెలువడే వాయువు నుండి రోజుకు 500 కేజీల పరిమాణం గల కార్బన్ డయాక్సైడ్ ను సేకరించి, దీనిని హైడ్రోజన్ వాయువుతో కుదింపు చేసి, చివరిగా మిథనాల్ ద్రవాన్ని పొందే ప్రక్రియను ఈ ప్లాంట్ లో చేపట్టనున్నారు.

2 లో..





## మ్యూజియం పనులు పూర్తి స్థాయిలో పూర్తి చేయండి

-ముక్కోటి నాటికి ముస్తాబు చేయండి

-ఐటిడిఏ ఏపీవో డేవిడ్‌రాజ్

భద్రాచలం, ప్రభాతవార్త : ఐటీడీఏ ప్రాంగణంలోని గిరిజన మ్యూజియం ముక్కోటి వచ్చేనాటికి పూర్తిస్థాయిలో పనులు పూర్తిచేసి ముక్కోటికి వచ్చే భక్తులు ఆకర్షించేలా అందంగా ముస్తాబు చేయాలని ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ సంబంధిత మ్యూజియం కమిటీ సభ్యులకు సూచించారు. సోమవారం నాడు ఐ టి డి ఏ ప్రాంగణంలోని గిరిజన మ్యూజియంను ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి



2వ పేజీలో...


## బీఎస్సీ (నర్సింగ్) సీట్ల భర్తీ.. ఎన్నడో..?

### ఖాళీగా 4200 సీట్లు ఉన్న వైనం

తలనొప్పిగా మారిన నూతన నిబంధనలు

అడ్మిషన్ల నియమాలను సడలించాలని విద్యార్థుల వేడుకోలు

ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన కోసం ఆశగా ఎదురుచూపులు



ఖమ్మం, ప్రభాతవార్త :

బీఎస్సీ (నర్సింగ్) సీట్ల భర్తీ ఎన్నడో అంటూ విద్యార్థులు ఆశగా ఎదురుచూస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కెఎస్ఆర్ హెల్త్ యూనివర్సిటీ పరిధిలో సుమారు 129 నర్సింగ్ కళాశాలలు ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల ఆధీనంలో ఉన్నాయి. అన్ని నర్సింగ్ కాలేజీలు కన్వీనర్, మేనేజ్ మెంట్ కేటగిరిల్లో ఈ సంవత్సరం 8 వేల మందికి ప్రవేశం కల్పిస్తున్నాయి. ప్రస్తుతం కన్వీనర్ కేటగిరిలో 3800 సీట్లు భర్తీ కాగా 4200 సీట్లు కన్వీనర్ మేనేజ్మెంట్ కోటాలో ఖాళీగా ఉన్నాయి. ఈ సంవత్సరం నర్సింగ్ కళాశాల

2వ పేజీలో...

# బిఎస్సీ (నర్సింగ్) సీట్ల భర్తీ ఎన్నడో...?

(మొదటి పేజీ తరువాయి..)

ప్రవేశ నిబంధనలను కెఎస్ఆర్ హెల్త్ యూనివర్సిటీ కఠినం అమలు చేయగా అడ్మిషన్లకు చివరి తేదిగా నవంబర్ 25, 2024 నిర్ణయించింది. ఈ విధానం వలన స్థానిక, గ్రామీణ, మారుమూల ప్రాంత పేద విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి, సంబంధిత మెడికల్, హెల్త్ డిపార్టుమెంట్ ఉన్నతాధికారులు కెఎస్ఆర్ హెల్త్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌తో వెంటనే సమావేశం ఏర్పాటు చేసి అడ్మిషన్ ప్రమాణాలపైసమీక్షించి గడిచిన సంవత్సరాలలో మాదిరిగా సడలించి తగు న్యాయం చేయాలని నర్సింగ్ విద్యార్థినిలు కోరుతున్నారు. ఈ 2024 - 2025 విద్యా సంవత్సరంలో కన్వీనర్ కేటగిరిలో ఎంసెట్ పరీక్షలో అర్హత పొంది 54799 కటాఫ్ ర్యాంక్, మేనేజ్మెంట్ కేటగిరికి నీట్ పరీక్షలో మాత్రమే అర్హత పొందాలని కెఎస్ఆర్ హెల్త్ యూనివర్సిటి నిర్ణయించి ప్రకటించింది. ఈ నిబందనలు గత సంవత్సరం కంటే కఠినతరంగా మారాయి. గడిచిన సంవత్సరం 2023-2024లో నవంబర్ 08, 2023న ఇండియన్ నర్సింగ్ కౌన్సిల్ న్యూఢిల్లీ అడ్మిషన్ల ప్రమాణాలను సడలించింది. దీని వలన కన్వీనర్ కోటా వారికి ఎంసెల్ 0 ర్యాంక్ వరకు, మేనేజ్ మెంట్ కోటా వారికి నీట్ మరియు ఎంసెట్ పరీక్షలలో 0 పర్సెంట్ వారికి అర్హత కల్పించారు. కెఎస్ఆర్ హెల్త్ యూనివర్సిటీ వాటిని అమలు చేసి దాదాపు 2వేల సీట్లు భర్తీ చేశారు. విద్యార్థులు గడిచిన సంవత్సరాలలో పాటించిన విధంగా ఈ సంవత్సరం కూడా కన్వీనర్ కోటా వారికి ఎంసెట్ 0 ర్యాంక్ వరకు, మరియు మేనేజ్మెంట్ కోటాలో నీట్ మరియు ఎంసెట్ పరీక్షలో 0 ర్యాంక్ వరకు అర్హత కల్పించాలని, తదుపరి మిగిలిన సీట్లను 12వ తరగతిలో బయాలజీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెకులలో పాస్ అయిన విద్యార్థులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం జీవో ఎం.ఎస్. 108, తేది 05.09. 2024 ప్రకారం ప్రవేశాలు కల్పించి తగు న్యాయం చేయాలని నర్సింగ్ విద్యార్థులు కోరుతూ అభ్యర్థిస్తున్నారు.

# సింగరేణిలో కార్బన్ డయాక్సైడ్ నుండి మిథనాల్ తయారీ ప్లాంట్ ఏర్పాటు

(మొదటి పేజీ తరువాయి..)

ఈ ప్రయోగాత్మక ప్లాంట్ నిర్మాణం ఇప్పటికే ప్రారంభమైందని, డిసెంబర్ 31 నాటికి పూర్తవుతుందని సంస్థ ఛైర్మన్ మరియు ఎండీ ఎన్.బలరామ్ తెలియజేశారు. ఈ త్వరలో రాష్ట్ర ప్రభుత్వ అనుమతితో లాంఛనంగా ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలో బొగ్గు మండించగా వచ్చే కర్బన ఉద్గారాలను 99.9 శాతం వరకు వాతావరణంలో కలవకుండా నివారించడం కోసం ఇ.ఎస్.పీ. (ఎలక్ట్రో స్టాటిక్ ప్రెసిపిటేటర్స్) ను నెలకొల్పడం జరిగిందన్నారు. ఈ విధానంలో చివరిగా వాతావరణంలోకి అనుమతించబడిన వాయువు నుండి మాత్రమే ఈ కార్బన్ డయాక్సైడ్ వాయువును స్వీకరించడం జరుగుతుందన్నారు. థర్మల్ పవర్ ప్లాంట్ చిమ్నికి అనుబంధంగా ఈ ప్రయోగాత్మక ప్లాంట్ నిర్మాణం జరుగుతోందన్నారు. పూర్తయిన సివిల్ నిర్మాణాలు: ఈనెలలో యంత్రాల ఏర్పాటు : కార్బన్ డయాక్సైడ్ నుండి మిథనాల్ తయారు చేసే ప్లాంట్ లో ఇప్పటికే సివిల్ నిర్మాణాలు పూర్తయ్యాయి. వీటిలో కార్బన్ డైయాక్సైడ్ను సంగ్రహించే యూనిట్ ను, హైడ్రోజన్ జనరేషన్ యూనిట్ ను, కంప్రెషన్ యూనిట్ ను, మిథనాల్ డిస్టిలేషన్ యూనిట్ ను ఏర్పాటు చేయనున్నారు. ఈ యంత్ర విభాగాలలో కొన్ని ఇప్పటికే నిర్మాణ ప్రాంతానికి చేరుకోగా మరికొన్ని ఈ నెలాఖరుకు చేరుకోనున్నాయి.

**- సింగరేణి సౌజన్యంతో, నిర్మాణ సారథ్యంలో**

సింగరేణి సౌజన్యంతో, నిర్మాణ సారథ్యంలో కోల్ ఇండియా అనుబంధ రీసర్చ్ యూనిట్ యిన సీఎం పిడిఐఎల్ ఆర్థిక సహకారంతో, ఈ ప్లాంట్ నిర్మాణం చేపట్టడం జరిగింది. నిర్మాణ బాధ్యత మరియు ప్లాంట్ నిర్వహణను బెంగళూరుకు చెందిన జవహర్లాల్ నెహ్రూ సెంటర్ ఫర్ అడ్వాన్స్డ్ సైంటిఫిక్ రీసెర్చ్ మరియు బ్రెత్ అప్లైడ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ వారికి అప్పగించడం జరిగింది. ఈ ప్లాంట్ నిర్మాణానికి సుమారు 20 కోట్ల రూపాయల ఖర్చు కానుంది.

**- మిథనాల్ తో బహువిధ వ్యాపార ప్రయోజనాలు**

ఈ ప్రయోగాత్మక ప్లాంటు ప్రారంభమైన తర్వాత రోజుకు 180 కేజీల మిథనాల్ తయారు జరగనుంది. ప్రస్తుతం దీనిని ఎవరికీ విక్రయించబోవడం లేదు. ప్రయోగం విజయవంతం అయితే పెద్ద ఎత్తున మిథనాల్ ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి సింగరేణి సంసిద్ధంగా ఉంది. మిథనాల్ ను ఎరువుల తయారీలో, అక్రిలిక్ ప్లాస్టిక్, సింథటిక్ ఫైబర్ వస్త్రాల తయారీలో, ప్లైవుడ్, పెయింట్స్ తయారీలో కూడా విస్తృతంగా వినియోగిస్తారు. కనుక వ్యాపార విస్తరణ చర్యలో భాగంగా పెద్ద ఎత్తున మిథనాల్ ప్లాంట్ ఏర్పాటు చేసి, ఈ మిథనాల్ ను వివిధ పరిశ్రమలకు సింగరేణి సంస్థ అమ్ముకునే అవకాశం ఉంది. దేశీయ అవసరాల కోసం వినియోగిస్తున్న 120 మిలియన్ టన్నుల మిథనాల్ లో దాదాపు 80 మిలియన్ టన్నులను ఇతర దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాం. దేశీయంగా ఉత్పత్తి దిశగా ఈ ప్రయోగాత్మక ప్రాజెక్టు విజయవంతం అయితే అది భవిష్యత్లో ఏర్పాటు చేసే ప్లాంట్ల ద్వారా దేశానికి ఎంతో ఆర్థికంగా ఎంతో లబ్ధి చేకూర్చే అవకాశాలు ఉన్నాయి.

# సీఎం పర్యటన వేళ నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు

## వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

ప్రభాతవార్త, పోచమ్మ మైదాన్ కార్పొరేషన్ :

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వరంగల్ పర్యటన సందర్భంగా వరంగల్, హనుమకొండ, కాజీపేట నగరాల్లో ట్రాఫిక్ మళ్ళింపుతో పాటు ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేయబడుతాయి. హైదరాబాద్, ఖమ్మం, హుజురాబాద్, ములుగు మరియు అపై ప్రాంతాల నుండి వచ్చే వాహనదారులు క్రింది తెలిపిన విధంగా ఆయా మార్గాల్లో ప్రయాణించాల్సి వుంటుందని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వాహనదారులకు సూచించారు. హుజురాబాద్ వైపు నుండి హైదరాబాద్, ఖమ్మం ప్రాంతాలకు వెళ్ళే వాహనాలు చింతగట్టు ఓ.ఆర్.ఆర్, కరుణాపురం మీదుగా హైదరాబాద్ కు వెళ్లవలసివుంటుంది. అలాగే కరుణాపురం ఐనవోలు, పున్నేలు మీదుగా ఖమ్మంకు పోవాల్సి వుంటుంది. పరకాల, ములుగు మార్గాల నుండి హైదరాబాద్, ఖమ్మం, కరీంనగర్ ప్రాంతాలకు వెళ్ళే వాహనాలు ఓ.ఆర్.ఆర్, కరుణాపురం మీదుగా హైదరాబాద్ కు వెళ్లవలసివుంటుంది. మరియు కరుణాపురం ఐనవోలు, పున్నేలు మీదుగా ఖమ్మం కు వెళ్లవలసి ఉంటుంది. వర్ధన్నపేట అపై మార్గాల నుండి హైదరాబాద్, కరీంనగర్, ములుగు, పర్కాల, భూపాలపల్లి వెళ్ళే వాహనాలు పున్నేలు క్రాస్ నుండి డైవర్షన్ తీసుకోని ఐనవోలు, కరుణాపురం ఓ. ఆర్. ఆర్ మీదుగా పోవాల్సి వుంటుంది. పైన సూచించిన మార్గాల మీదుగా వారి, వారి గమ్యస్థానాలకు చేరుకోవాల్సి వుంటుంది. ముఖ్యంగా హనుమకొండ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజిలో జరిగే ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి బహిరంసభకు వచ్చే వాహనాలు క్రింద తెలిపిన మార్గాలమీదుగా రావల్సి వుంటుంది. హుజురాబాద్ వైపు నుండి వచ్చే వాహనాలు చింతగట్టు వద్ద ఆర్ పైకి ఎక్కి ఉనికిచర్ల క్రాస్ రోడ్, వడ్డేపల్లి చర్చి రిజిస్ట్రేషన్ ఆఫీస్ తెలంగాణ జంక్షన్ వడ్డేపల్లి రోడ్ నుండి సర్క్యూట్ గెస్ట్ హౌస్ వద్ద ప్రజలను దింపి ఖాళీ వాహనాలను ఓల్డ్ బస్ డిపో వద్ద తమ వాహనాలను పార్కింగ్ చేయాల్సి వుంటుంది. హనుమకొండ ములుగు భూపాల్ పల్లి నుండి వచ్చే వాహనాలు పెద్దమ్మగడ్డ డైవర్షన్ నుండి కేయూసి జంక్షన్, 100 ఫీట్ల రోడ్ మీదుగా గోపాలపూర్ జంక్షన్ తిరుమల జంక్షన్ ఎక్సైజ్ కాలనీ ఐలాండ్ వద్ద దించి ఖాళీ వాహనాలను ఎక్సైజ్ కాలనీ 1 లో తమ వాహనాలను పార్కింగ్ చేయాల్సి వుంటుంది. నర్సంపేట వైపు నుండి వచ్చే వాహనాలు చింతల్ బ్రిడ్జ్ ఆర్టీఏ హంటర్ రోడ్ మీదుగా నీలిమా జంక్షన్ మరియు తెలంగాణ జంక్షన్ వద్ద దింపి తమ వాహనాలను సూచించిన ప్రదేశం లో పార్కింగ్ చేయాల్సి వుంటుంది. మామునూరు నుండి వచ్చే వాహనాలు ఆర్టీఏ జంక్షన్, ఉర్సు గుట్ట సీఎస్ఆర్ గార్డెన్స్ మీదుగా హంటర్ రోడ్ నీలిమా జంక్షన్ మరియు తెలంగాణ జంక్షన్ వద్ద వద్ద దించి ఖాళీ వాహనాలను విష్ణుప్రియ గార్డెన్స్ లో తమ వాహనాలను పార్కింగ్ చేయాల్సి వుంటుంది. ఘనుపూర్ ఆపై మార్గాల నుండి వచ్చే వాహనాలు ఓఆర్ఆర్ మీదుగా ఉనికిచర్ల ఎక్స్ రోడ్ వడ్డేపల్లి చర్చి ప్రశాంతినగర్ పార్క్ తెలంగాణ జంక్షన్ మీదుగా ఏ టుజెడ్ వద్ద దించి ఖాళీ వాహనాలను తెలంగాణ జంక్షన్ వద్ద తమ వాహనాలను పార్కింగ్ చేయాల్సి వుంటుంది. ఈ నెల 19 వ తారీకున సీఎం పర్యటన సందర్భంగా వరంగల్ ట్రై సిటీ పరిధిలో ట్రాఫిక్ రద్దీ కారణంగా మళ్ళింపు మరియు అంక్షలు వున్నందున వాహనదారులు అవసరం వుంటే తప్ప తమ వాహనాలను రోడ్ పైకి తీసుకరావద్దని, మరీ ముఖ్యంగా బహిరంగ సభ జరిగే ఆర్ట్స్ కాలేజ్ పరిసరాల వద్ద కఠినమైన ఆంక్షలు ఉంటాయని ట్రాఫిక్ పోలీసులు స్పష్టం చేశారు. అలాగే 19 వ తేదీన ట్రైసిటీస్ లోకి ఎటువంటి భారీ వాహనాలను ( రెడిమిక్స్ వాహనాలు, డీసీఎం లారీలను )అనుమతించబోమని ట్రాఫిక్ పోలీసులు స్పష్టం చేశారు.

# ఎంటర్ పైనియర్ రజితను అభినందించిన సెర్ప్ సీఈఓ

ఐనవోలు,(వర్ధన్నపేట) ప్రభాతవార్త:

మంగళవారం హనుమకొండలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించ తలపెట్టిన మహిళా శక్తి సంబరాలు, ప్రజా పాలన ఉత్సవాలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొననున్న సందర్భంగా వరంగల్ డిఆర్డిఏ ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులు తయారుచేసిన ఉత్పత్తుల ప్రత్యేక స్టాల్స్ సోమవారం గ్రామీణ అభివృద్ధి సంస్థ సెర్ప్ సీఈఓ దివ్య సందర్శించారు. వర్ధన్నపేట మండ లం ఇల్లంద గ్రామానికి చెందిన ఎంటర్ పైనియర్ కొంగ రజితను ఏర్పాటుచేసిన కంప్యూటర్ ఎంబ్రాయిడరీ వర్క్స్ పట్ల సీఈఓ దివ్య సంతోషం వ్యక్తం చేసి అభినందించారు. ఈ సందర్శనలో వరంగల్ హనుమకొండ డిఆర్డిఓ లు కౌసల్యాదేవి నాగ పద్మజ అడిషనల్ డిఆర్డిఓ లు రేణుకా దేవి, శ్రీనివాస్ డీపీఎంలు చంద్రశేఖర్ దయాకర్ భవాని అనిల్ కుమార్ సరిత పాల్గొన్నారు.



# అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వర శివాలయంలో ప్రత్యేక పూజలు

## -శోభాయమానంగా గోదావరి నదీ హారతి

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి అనుబంధ దేవాలయమైన శ్రీఅన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వర స్వామి వారి దేవాలయంలో కార్తీక సోమవారంను పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు ఉదయం రుద్రాభిషేకం, పుష్పార్చన, సాయంకాలం ఆకాశదీపం, సహస్ర దీపాలంకరణ, నీరాజన మహామంత్రపుష్పం, తీర్థప్రసాదాల వినియోగం కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. పలువురు భక్తులు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక గోత్ర నామార్చన అభిషేకం తదితర కార్యక్రమాల్లో పాల్గొని తరించారు. అదేవిధంగా సాయంత్రం పవిత్ర గోదావరి నదికి గోదావరి హారతి కార్యక్రమాన్ని కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి పర్యవేక్షణలో వైభవంగా నిర్వహించారు. దేవస్థాన యంత్రాంగం వేదపండితుల వేదమంత్రాలు, మంగళవాయిద్యాలు, కోలాట నృత్యాల నడుమ దేవస్థానం నుంచి చప్టా దిగువ మీదుగా గోదావరి ఒడ్డుకు చేరుకున్నారు. ప్రధానార్చకుల ప్రత్యేక మంత్రోచ్చరణాల నడుమ అర్చకస్వాముల బృందం గోదావరమ్మకు నదీ హారతిని ఇచ్చారు. ఇది చూసిన భక్తజనం తన్మయత్వంతో పులకరించిపోయారు.

# మ్యూజియం పనులు పూర్తి స్థాయిలో పూర్తి చేయండి

(మొదటి పేజీ తరువాయి..)



బి. రాహుల్ ఆదేశానుసారం కమిటీ సభ్యులతో కలిసి ఆయన పరిశీలించారు. మ్యూజియం ప్రాంగణంలోని మట్టి ఇల్లు నిర్మించే స్థలాన్ని బోటింగ్ కు సంబంధించిన చెరువును మ్యూజియం పరిసరాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోటింగ్ ఏర్పాటు కోసం ఉన్న చెరువును చుట్టూ ప్రస్తుతం ఉన్న రాళ్లతో కట్టిన గోడను సిమెంటుతో ప్లాస్టరింగ్ చేయించాలని, మ్యూజియం పరిసరాలు పిచ్చి చెట్లు పనికిరాని ఏమన్నా కలుపు మొక్కలు ఉంటే వెంటనే తీయించాలని, ఎత్తు పల్లాల భూమిని ఉంటే మట్టసంగా చదును చేయాలని, మట్టి ఇల్లు నిర్మాణానికి మట్టి సరఫరా అలాగే పూర్తిస్థాయిలో చదును చేయించాలని గ్రామపంచాయతీ ఈవోకు ఆదేశించారు. మట్టి ఇల్లు నిర్మాణానికి సంబంధించిన పనులు ఇంజనీరింగ్ అధికారులు త్వరగా పనులు ప్రారంభించాలని, కమిటీ సభ్యులకు అప్పగించిన పనులు బాధ్యతతో ప్రారంభించి త్వరితగతి నా పూర్తి చేస్తే ముక్కోటి ఏకాదశి నాటికి మ్యూజియం సర్వ సుందరంగా ముస్తాబు చేసి శ్రీ సీత రామచంద్రస్వామి దర్శనానికి వచ్చే భక్తుల సందర్శనకు వెసులు బాటు కల్పించడానికి అవకాశం కుదురుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ సి ఎం ఓ రమణయ్య, గ్రామపంచాయతీ ఈవో శ్రీనివాస్, మ్యూజియం క్యూరేటర్ వీరాస్వామి, టీఏ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సాహితి మృతదేహానికి కూనంనేని నివాళి



జూలూరుపాడు ప్రభాతవార్త:
అనంతరం గ్రామానికి చెందిన సిపిఐ నాయకులు పాలెపు ప్రభాకర్ కుమార్తె పాలెపు సాహితి (8),అనారోగ్యంతో మరణించారు,సోమవారం మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు, వారి మరణం పట్ల, ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు, పాలెపు ప్రభాకర్ కుటుంబానికి సిపిఐ ఎల్లప్పుడు అండగా ఉంటుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, సిపిఐ మండల కార్యదర్శి గుండే పిన్ని వెంకటేశ్వర్లు, ౖ జిల్లా కార్యదర్శి, ౖ నాగుల్ మీరా సిపిఐ నాయకులు, గార్ల పాటి వీరభద్రం గుడిమెట్ల సీతయ్య, ౖ చందు పాషా, వల్లమల సామేలు నిమ్మటూరి లచ్చయ్య,పత్తిపాటి మహేష్, గార్లపాటి శివకృష్ణ, పాల్గొన్నారు

## సత్తుపల్లిలో ముగిసిన రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్



సత్తుపల్లి నవంబర్ 18 ప్రభాత వార్త
రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లి జేవిఆర్ డిగ్రీ కళాశాలలో ఆశా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో ఆశా మెమోరియల్ రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ఎనిమిదో తేదీన ఎమ్మెల్యే దంపతులు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది ఆశ



మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ రాష్ట్రస్థాయిలో ఏర్పాటుచేసిన ఈ టోర్నమెంట్ కు రాష్ట్ర నలుమూలల నుంచి 16 టీములు హాజరు కాగా జె.వి.ఆర్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో 11 రోజులు పాటు జరిగిన ఈ క్రీడలకు హాజరైన క్రీడాకారులకు డాక్టర్ మట్టా దయానంద యువసేన బాధ్యులు బత్తుల భరతు మల్లూరు దిలీప్ అజయ్ ప్రశాంత్ తదితరులు క్రీడాకారులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా భోజనం వసతికార్యాలను ఏర్పాటు చేయడమే కాకుండా 11 రోజులు పాటు ఈ క్రీడా మైదానంలో జరిగిన ఈ టోర్నమెంట్ కు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే తిలకించిన తిలకించిన వారికి సైతం అసౌకర్యం కలక్కుండా అన్ని ఏర్పాట్లు దగ్గరుండి మట్ట యువసేన బాధ్యులు తీసుకోవడం జరిగింది ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ ఆశ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్లు నిత్యం ప్రజా సేవ చేయటంతో పాటు వైద్య రంగంలో సైతం ప్రజలకు అమూల్యమైన సేవలు అందిస్తూ ప్రజల ఆశీస్సులు పొందుతూ వస్తున్న వీరు క్రీడల పట్ల యువకులు ముందుకు సాగాలని ఆశా స్వచ్ఛంద సంస్థ తరఫున రాష్ట్రస్థాయిలో క్రికెట్ టోర్నమెంట్ ని ఏర్పాటు చేయడం పట్ల పలువురు ఎమ్మెల్యే దంపతులను అభినందిస్తున్నారు రాష్ట్రస్థాయిలో ఏర్పాటుచేసిన ఈ క్రికెట్ టోర్నమెంట్లో మొదట బహుమతి కింద 50వేల రూపాయలు రెండో బహుమతి కింద 30 వేల రూపాయలు ఆశా స్వచ్ఛంద సంస్థ ముందుకు వచ్చి ఇవ్వటం పట్ల ఎమ్మెల్యే దంపతులు ను సైతం ఈ సందర్భంగా పలువురు అభినందిస్తున్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా రాష్ట్రస్థాయిలో క్రికెట్ పోటీలను ఏర్పాటు చేసియువకులను ప్రోత్సహించి క్రికెట్ లో గెలిచిన క్రీడాకారులకు మంచి నగదు బహుమతులు ఇవ్వటాన్ని రాష్ట్ర స్థాయి నుంచి హాజరైన క్రీడాకారులు ఎమ్మెల్యే దంపతులను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు సత్తుపల్లిలో 11 రోజులు పాటు నిర్వహించిన ఈ రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలు క్రీడా ప్రాభంజనాన్ని తలపించినట్లుగా అయింది

## అదుపు తప్పి పొలాల్లోకి దూసుకెళ్ళి బోల్తా పడ్డ కారు

పెనుబల్లి, నవంబర్ 18, ప్రభాతవార్త



అదుపు తప్పి కారు పొలాల్లోకి దూసుకెళ్ళి బోల్తా పడ్డ ఘటన మండలంలో చోటు చేసుకుంది. ఖమ్మం నుండి వియం. బంజర్ వైపు జాతీయ రహదారిపై ప్రయాణిస్తున్న కారు పెనుబల్లి మండలం టేకులపల్లి స్మశాన వాటిక సమీపంలో అదుపు తప్పి పల్టీలు కొట్టుకుంటూ వరి పొలంలోకి దూసుకెళ్ళి బోల్తా పడింది. ప్రమాద సమయంలో కారులో పురుషుడు, ముగ్గురు మహిళలతో పాటు ఇద్దరు చిన్నారులు ఉన్నారు. ఖమ్మం నగరానికి చెందిన కళ్యాణి, బిందు, శ్రావణి, కిరణ్, చిన్నారులు హర్షిత, చరిష్మ లు మండలంలోని లంకాసాగర్ గ్రామంలో ఒక శుభకార్యానికి హాజరయ్యేందుకు వెళుతుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుందని బాధితులు తెలిపారు. కారు ప్రమాద తీవ్రత అధికంగా ఉన్నా స్వల్ప గాయాలతో బయటపడటంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. గాయపడిన వారిని పెనుబల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## మండాలపాడులో ఐదు ఇళ్ళల్లో చోరీ

పెనుబల్లి, నవంబర్ 18, ప్రభాతవార్త
మండల పరిధిలోని మండాలపాడు గ్రామంలో ఆదివారం రాత్రి ఐదు ఇళ్ళల్లో దొంగలు చోరీకి పాల్పడినట్లు స్థానికులు తెలిపారు. దోసపాటి లక్ష్మణరావు అనే వ్యక్తి ఇంట్లో సుమారు 75 గ్రాముల బంగారం, రూ. 75 వేల నగదు చోరీకి గురైనట్లు బాధితుడు తెలిపారు. మిగిలిన నాలుగు ఇళ్ళల్లో నగదు చోరీ జరిగినట్లు తెలిసింది. శనివారం రాత్రి లింగగూడెం గ్రామంలో చీకటి రాజా అనే వ్యక్తి ఇంట్లో చోరీ జరిగింది. 96 గ్రాముల బంగారం, కొంత నగదు చోరీకి గురైనట్లు తెలిసింది. బాధితులు సోమవారం వియం. బంజర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మండలంలో వరుస దొంగతనాలతో మండల ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు.

## లెక్చరర్ యోబు సార్ మృతదేహానికి పలువురు నివాళి



..కొణిజర్ల నవంబర్ 18 ప్రభాత వార్త :
మండల పరిధిలో గల చిన్నమునగాల గ్రామానికి చెందిన ప్రముఖ సీనియర్ హిస్టరీ లెక్చరర్ పాపగంటి యోబు అనారోగ్యంతో ఆదివారం మధ్యాహ్నం మృతి చెందినాడు. విషయం తెలుసుకున్న ప్రముఖ న్యాయవాది జిల్లా బార్ కౌన్సిల్ సెక్రటరీ చింతనిప్పు వెంకట్, సిపిఎం జిల్లా నాయకులు తాళ్లపల్లి కృష్ణ,సిపిఎం కొణిజర్ల మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు, గోపవరం సొసైటీ చైర్మన్ చెరుకుమల్లి రవి, మధు విద్యా సంస్థల చైర్మన్ మల్లెంపాటి వీరభద్రం,పలువురు నాయకులు, టీచర్స్, లెక్చరర్లు, పలు కాలేజీల ప్రిన్సిపల్స్, విద్యార్థులు యోబు స్వగృహానికి చేరుకొని ఆయన భౌతిక ఖాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు టీచర్లు మాట్లాడుతూ వైరా పరిసర మండలాల్లో పలు కాలేజీల్లో రెండు దశాబ్దాలకు పైబడి ప్రముఖ హిస్టరీ లెక్చరర్ గా పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్న యోబు సార్ చాలా సుపరిచితులని, ఎన్నో ఏళ్ల తరబడి రుమటాయిడ్ ఆర్థరైటిస్ అనే దీర్ఘకాల వ్యాధితో బాధపడుతూ, కాళ్ళు చేతులు సరిగా సహకరించకున్నా కూడా వెనకడుగు వేయకుండా ఎలాగైనా విద్యార్థులకు ఉన్నతంగా బోధించాలనే గొప్ప దృఢసంకల్పంతో పదుల కిలోమీటర్లు ఆటోలో ప్రయాణం చేస్తూ ఎంతో మంది విద్యార్థులకు ఉన్నత విద్యను అందించి ఉన్నత శిఖరాలకు చేర్చిన గొప్ప వ్యక్తిని కొనియాడి, ఇంత త్వరగా మా మధ్య నుండి కోల్పోవడం చాలా దురదృష్టం అని తెలిపి, బోరున విలపిస్తున్న కుటుంబాన్ని ఓదార్చి, అండగా ఉంటామని ధైర్యంగా ఉండాలని సూచించారు. నివాళులర్పించిన వారిలో టీచర్ వేల్పుల జయరాజు, ఏసిటీవో కాంపెల్లి శేషయ్య, హాస్టల్ వార్డెన్ కాంపల్లి రవి , రైల్వే అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్ పాపగంటి పులోమాన్, పలువురు టీచర్లు పాపగంటి రవి, అన్నెపోగు సత్యంబాబు, పాపగంటి ప్రవీణ్, పాపగంటి జయకుమార్, పాపగంటి చందు,పలువురు నాయకులు, గ్రామస్తులు, బంధువులు హాజరై ఘననివాళులర్పించినారు.

# నేరాలు-దారుణాలు

## ఆర్థికఇబ్బందులు తట్టుకోలేక వివాహిత ఆత్మహత్య

అళ్లపల్లి నవంబర్ 18 ప్రభాతవార్త



ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం చోటుచేసుకుంది వివరాల్లోకెళ్లితే కుటుంబ సభ్యులు స్థానిక ఎస్సై రతీష్ తెలిపిన వివరాలు ప్రకారం మండల పరిధిలోని మర్కోడు గ్రామంలోని జల్లారపు సాగరిక 32 భర్త రంజిత్ వీరికి 11 సంవత్సరాలు క్రితం వివాహం జరిగింది. వీరికి ఒక కూతురు కొడుకు ఉన్నారు. మృతురాలు అత్తగారు గ్రామం అనిచెట్టిపల్లి వివాహ అయినా నుండే తన తల్లి గారి దగ్గరే నివాసం ఉంటూ కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరి కుటుంబం రెక్క ఆడితే గాని డొక్కాడనటువంటి పరిస్థితి ప్రతిరోజు కూలికి వెళ్తే గాని ఆ రోజు గడవడు ఈ నేపథ్యంలో ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక మనస్థాపానికి గురై ఇంట్లో ఉన్న ఫ్యానికి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నదని సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వారు అన్నారు

## పాఠశాలకు వాటర్ ప్యూరీఫైర్ వితరణ



ఎర్రుపాలెం, నవంబర్ 18, ప్రభాతవార్త:
మండల పరిధిలోని భీమవరం జడ్పీఎస్ఎస్ హైస్కూల్లో తాగునీరు లేక ఇబ్బంది పడుతున్న విద్యార్థులను గత వారం క్రితం స్వయంగా చూసిన దాత యరమల పూర్ణచంద్రారెడ్డి తన సొంత నిధులు రూ.లక్షతో



పాఠశాలలో వాటర్ ప్యూరిఫైర్‌ను వితరణ చేశారు. సోమవారం స్థానిక నాయకులతో కలిసి వాటర్ ప్యూరీఫైర్ వాటర్ ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శీలం శ్రీనివాసరెడ్డి, అనుమోలు వెంకట కృష్ణారావు, యరమల శ్రీనివాసరెడ్డి, అనుమోలు కృష్ణారావు, గొల్లపూడి కోటేశ్వరరావు, హన్మంతరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పత్తి రైతుతో దళారి దాడి

కొత్తగూడెం/సుజాతనగర్, నవంబర్ 18 - ప్రభాతవార్త:
సుజాతనగర్‌లోని ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రంలో పత్తి రైతుతో దళారి దాడి చేసిన సంఘటన సోమవారం జరిగింది. మండలానికి చెందిన బానోత్ నగేష్ అనే రైతు తన పత్తి పంటను విక్రయించడానికి తీసుకొచ్చాడు. అయితే కొనుగోలు కేంద్రంలో ఉన్న దళారి తన పత్తికి మద్దతు ధర కల్పించకపోవడంతో ఇదేమిటని సదరు రైతు ప్రశ్నించాడు. దీంతో సదరు దళారి రైతుపై దాడికి పాల్పడ్డాడు.

## కరాటే ఛాంపియన్షిప్ లో ప్రగతి విద్యార్థులకు పతకాల పంట

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :
రాష్ట్రస్థాయి కరాటే పోటీలలో ఈనెల 17వ తారీఖున మహబూబాబాద్ లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో పది రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు పాల్గొనగా మండలంలోని ప్రగతి విద్యా నికేతన్ హై స్కూల్, సారపాకకు చెందిన విద్యార్థులు వివిధ విభాగాలలో పథకాలను సాధించడం జరిగింది. అందులో దామెర చావేజ్, అనుమల తేజశ్రీలు రాష్ట్రస్థాయిలో మొదటి బహుమతిగా గోల్డ్ మెడల్స్ సాధించడం జరిగింది. అదేవిధంగా ఎస్.నవీన, ఏ.రిత్విక్, ఎస్.కిరణ్ కుమార్, ఏ.యోషిక్, శ్యామ్,చక్రి ద్వితీయ, తృతీయ బహుమతులుగా రజిత, కాంస్య పథకాలను సాధించడం జరిగిందని పాఠశాల కరస్పాండెంట్ సానికొమ్ము బ్రహ్మారెడ్డి తెలియజేశారు. గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. అదేవిధంగా కరాటే మాస్టర్ కిరణ్‌ను సత్కరించారు. ఈ పోటీలకు సహకరించిన పాఠశాల పీఈటీ ఎస్.బాలకృష్ణను అభినందించారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్‌సత్యనారాయణ,ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.




# అడ్డు అదుపు లేని వాహనాల స్పీడు

**-భద్రాచలం -చర్లప్రధాన రహదారిపై తరుచూ ప్రమాదాలు**

**-రహదారి గుంతలమయంతో ప్రజలు ప్రాణాలు గాలిలోకి**

**-చూస్తూ కాలం చర్యలు చేపట్టని అధికారులు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

భద్రాచలం - చర్ల ప్రధాన రహదారిపై వెళ్తున్న వాహనాలు అడ్డు అదుపు అతివేగంతో వెళ్తూ పలు ప్రమాదాలు చోటుచేసుకుంటూ మనుషులు ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. అయినా సంబంధిత అధికారులు వాహనాల స్పీడ్‌ను అదుపు చేయడంలో పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినవస్తున్నాయి. ముఖ్యంగా చర్ల వైపు నుంచి ఇసుక లోడ్‌తో వచ్చే లారీల అతివేగంతో పలు ప్రమాదాలు జరుగుతున్నాయి. నిబంధనలను తుంగలో తొక్కి అధిక లోడ్‌తో ఇసుకను తీసుకెళ్తూ రహదారి శిథిలావస్థకు



చేరుతున్నాయి. నిత్యం అనేకమంది వాహనదారులు పర్ణశాల పుణ్యక్షేత్రానికి వెళ్లే యాత్రికులు రహదారి శిథిలా వస్థకు చేరుకోవడంతో అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఆంధ్ర ప్రాంతంలో ఉన్న ఎటపాక, కన్నాయిగూడెం సీతంపేట గ్రామాల వద్ద ప్రధాన రహదారి కొన్ని యేండ్లుగా శిథిలావస్థకు చేరుకుంది. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న దుమ్ముగూడెం మండలంలోని భద్రాచలం - చర్ల ప్రధాన రహదారి తూరుబాక, నర్సాపురం, ములకపాడు గ్రామాల వద్ద బీటీ రోడ్డుపై అనేక గుంతలు ఏర్పడి పలు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ముఖ్యంగా ఇసుక లారీలతో పెను ప్రమాదంగా మారింది. అనేకమంది ద్విచక్రవాహన దారులు ఇసుక లారీలతో ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు జరిగాయి. పర్ణశాలకు వచ్చే యాత్రికులు ఈ రహదారిపై ప్రయాణించడం అవగాహన లేక ప్రమాదాలకు గురవుతున్నారు. ఇటీవల తూరుబాక గ్రామం సమీపంలోని ఇసుక లోడ్ కోసం వెళ్తున్న ఒక లారీ టీవీఎస్ వాహన దారుడిని ఢీ కొట్టడంతో అక్కడిక్కడే ఆ వాహనదారుడు మృతిచెందాడు. అలాగే దుమ్ముగూడెం క్రాస్ రోడ్డు వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో ఒక యువకుడు ప్రాణాలను కోల్పోయాడు. ఇన్ని జరుగుతున్నా ... ఆర్ అండ్ బీ శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అలాగే వాహనాల స్పీడును ముఖ్యంగా ఇసుక లారీల స్పీడ్‌ను అదుపు చేయాల్సిన సంబంధిత అధికారులు కూడా ఇటువైపు కన్నెత్తి చూడకపోవడం ఆశ్చర్యానికి గురి చేస్తుంది. ఏది ఏమైనా మరికొంతమంది ప్రజల ప్రాణాలు గాలిలో కలిసిపోకుండా వాహనాల స్పీడ్‌ను అదుపు చేసి త్వరిత గతిన రహదారి మరమ్మత్తులు చేపట్టాలని వాహనదారులు, ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## డబుల్‌బెడ్‌రూం ప్రజల సమస్యలు పరిష్కారానికి కృషి

**-డబుల్‌బెడ్‌రూంలోని ప్రజలకు హామీ ఇచ్చిన ఎమ్మెల్యే డా.తెల్లం**

**-దుమ్ముగూడెం మండలం పర్యటించిన డా.తెల్లం వెంకట్రావు**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న డబుల్‌బెడ్‌రూం ఇండ్లను భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా డబుల్‌బెడ్‌రూం ఇండ్లలో ఉన్న ప్రజలు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వెళ్లారు. ఎవరూ అధైర్య పడవద్దని, మీ సమస్యలు ఒక్కొక్కటిగా పరిష్కరించేందుకు చర్యలు చేపడతానని డబుల్‌బెడ్‌రూం ఇండ్లలో నివసిస్తున్న ప్రజలకు మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన కొప్పిలి రాజేశ్వరి దశదిన కర్మలకు హాజరై రాజేశ్వరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మృతురాలు రాజేశ్వరి కుటుంబసభ్యులను పరామర్శించి సానుభూతిని సంతాపాన్ని తెలిపారు. అనంతరం మండలంలోని జరుగుతున్న సామాజిక, ఆర్థిక విద్యాఉపాధి, రాజకీయ, కులగణన సర్వే తీరును ఆయన పరిశీలించారు. దుమ్ముగూడెం గ్రామంలో సర్వేను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు, సలహాలను అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లంకా శ్రీనివాసరావు, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముత్తంగి అలంకారంలో దర్శనమిచ్చిన భద్రాద్రి రామయ్య

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :



దక్షిణ అయోధ్య గా పేరుపొందిన భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానంలో స్వామి వారు సోమవారం ముత్తంగి అలంకా రంలో దర్శనమిచ్చారు. ముందుగా ఆలయ అర్చకులు ఆలయ తలుపులు తెరిచి స్వామివారికి సుప్రభాత సేవ నిర్వహించారు. అనంతరం ఆరాధన సేవా కాలం, నిత్యబలిహరణం, అభిషేకం తదితర నిత్య పూజాది కార్యక్రమాలు యధావిధిగా జరిపారు. తదుపరి బేడా మండపంలో ప్రత్యేకంగా అలంకరించిన నిత్య కళ్యాణ మండపంలో స్వామి వారి ఉత్సవమూర్తులకు నిత్య కళ్యాణ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పేద పండితులు దంపతులకు కళ్యాణ లడ్డూలను అందజేశారు.



## ఘనంగా నేస్తం ట్రస్ట్ వార్షికోత్సవ వేడుకలు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :




మోరంపల్లి బంజర్ గ్రామానికి చెందిన నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ 13వ వార్షికోత్సవం సందర్భంగా ట్రస్ట్ సభ్యులు సమావేశం కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇప్పటి వరకు చేసిన సేవా కార్యక్రమాలు అలాగే భవిష్యత్ కార్యాచరణ గురించి చర్చించడం జరిగింది. అనంతరం సభ్యులందరూ కలిసి కేకు కట్ చేసి వార్షికోత్సవం శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ బత్తుల రామకొండారెడ్డి మాట్లాడుతూ పేదవారికి తమ వంతుగా సహాయం అందించాలని ఉద్దేశ్యంతో 18 నవంబర్ 2011 న ట్రస్ట్‌ను ప్రారంభించి విద్య,వైద్యం మరియు రక్తదానం లాంటి అంశాలకు ప్రాధన్యం కల్పిస్తూ ట్రస్ట్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పరిస్థితులు బాలేని వారికి సహాయం చేయాలనే ఆలోచనతో 13 మంది సభ్యులతో ఈ ట్రస్ట్ ను ఏర్పాటు చేశామని, ఇప్పటి వరకు మా మధ్య ఎలాంటి విభేదాలు లేకుండా 13 సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చింత అంకిరెడ్డి ,సెక్రటరీ ఇండ్ల రాజేష్ ,కోశాధికారి కే రాజేందర్ రెడ్డి,సభ్యులు సంకా సురేష్ ,పేరం రామిరెడ్డి, డి బాల నారాయణరెడ్డి,అవుల నాగార్జున,కే రమేష్ రెడ్డి ఆవుల శివ నాగిరెడ్డి,బిజ్జం వెంకట రామిరెడ్డి పాల్గొన్నారు.

## నేడు దుమ్ముగూడెం మండలంలో సామాజిక తనిఖీ

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా నిర్వహించిన పనులపై మంగళవారం దుమ్ముగూడెం మండల పరిషత్ ఆవరణలో సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహిస్తున్నట్లు దుమ్ముగూడెం ఇంచార్జ్ ఎంపీడీవో సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని 01.04.2023 నుంచి 31.03.2024 వరకు జరిగిన ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ బృందాల ద్వారా తనిఖీలు నిర్వహించబడి తుది నివేదిక ప్రజావేదికలో నిర్వహిస్తున్నట్లు ఉదయం 10 గంటలకు ప్రజా వేదిక కార్యక్రమం జరుగుతుందని, అందుకు సంబంధించిన ఈజీఎస్ మరియు పంచాయతీరాజ్ తదితర శాఖల సిబ్బంది సకాలంలో పూర్తి సమాచారంతో హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## నర్సాపురం పాఠశాలలో ప్రారంభించిన అల్పాహార కార్యక్రమం



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో సూదిరెడ్డి నాగిరెడ్డి, ఆదిలక్ష్మమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న దృష్ట్యా విద్యార్థులకు అల్పాహార కార్యక్రమాన్ని సోమవారం భద్రాచలం రోటరీ క్లబ్ అధ్యక్షుడు బాలాజీ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బెక్కంటి శ్రీనివాసరావు ప్రారంభించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు విద్యార్థుల్లో ఉత్తీర్ణత శాతం పెంచడంలో భాగంగా పదవ తరగతి విద్యార్థులకు పాఠశాల అనంతరం ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామని ఈ సందర్భంగా విద్యార్థులకు అల్పాహారాన్ని అందించాలని, రోటరీ క్లబ్ నిర్వాహకులకు పాఠశాల హెచ్.ఎం బెక్కంటి శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. ఆయన విజ్ఞప్తి మేరకు 90 రోజుల పాటు విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తుండడంతో వారికి అల్పాహారం అందించేందుకు భద్రాచలం రోటరీ క్లబ్ ముందుకు వచ్చింది. సోమవారం ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన రోటరీ క్లబ్ అధ్యక్షుడు బాలాజీ మాట్లాడుతూ... విద్యార్థుల్లో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని అభినందించారు. భవిష్యత్తులో పాఠశాలకు మరిన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. రోటరీ క్లబ్ దుమ్ముగూడెం బాధ్యులు సుధాకర్‌రెడ్డి, గుప్తా, రోటరీ క్లబ్ ప్రధాన కార్యదర్శి సాగర్, విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ అధికారి నాగరాజశేఖర్, రోటరీ క్లబ్ భద్రాచలం ప్రతినిధులు వీరయ్య, రఫీ, యశోద రాంబాబు, నాగేశ్వరరావు, పలువురు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం రోటరీ క్లబ్ భద్రాచలం అధ్యక్షుడు బాలాజీ దంపతులను పాఠశాల సిబ్బంది శాలువాతో సన్మానించారు.

# ప్రజా పాలన విజయోత్సవాల వేడుకలను విజయవంతం చేయాలి

**- జిల్లా నుంచి 12 బస్సుల్లో 540 మంది మహిళల తరలింపు**

**- టెలీ కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ జితేష్ వి పాటిల్**

*కొత్తగూడెం కలెక్టరేట్, న - ప్రభాతవార్త:*

ప్రభుత్వం ఏర్పడి తొలి ఏడాది కాలంలో సాధించిన విజయాలు చేపట్టిన కార్యక్రమాలు వివిధ పథకాలను విస్తృతంగా ప్రజల్లో కి తీసుకు వెళ్ళుటకు గాను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న ప్రజా పాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమాలను విజయవంతం చేయాలనిజిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈనెల 19న వరంగల్ లో నిర్వహించు ప్రజాపాలన విజయోత్సవాల వేడుకలకు జిల్లా నుండి మహిళా సంఘాల మహిళలను భాగస్వాములు చేయుటకు గాను చేయాల్సిన ఏర్పాటలపై జిల్లా కలెక్టర్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనతో, ఎంపీడీవోలు, ఆర్టీసీ అధికారులు, సంబంధిత అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 19వ తారీఖు వరంగల్ వేదికగా 22 జిల్లాల్లో ఇందిరా మహిళా శక్తి భవనాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన కార్యక్రమానికి, ప్రజా పాలన విజయోత్సవ వేడుకలకు జిల్లా నుండి పెద్ద ఎత్తున మహిళలను తీసుకువెళ్లాలని



అధికారులు ఆదేశించారు. జిల్లా నుండి పెద్ద ఎత్తున మహిళా సంఘాల సభ్యులను ప్రజా పాలన విజయోత్సవాల వేడుకలకు హాజరు అయ్యేలా ప్రణాళికలు చేపట్టాలన్నారు. జిల్లా నుండి 12 బస్సుల్లో బస్సు కు 45 మంది చొప్పున 540 మంది మహిళలను కార్యక్రమంలో పాల్గొనాలని అన్నారు. దూరంగా వున్న మండలా బస్సులు ఉదయం ఏడు గంటలకు, మిగిలిన మండలాలకు బస్సులు ఎనిమిది గంటలకు మండల కేంద్రం నుండి బయలుదేరాలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పాల్గొనే మహిళలందరికీ ఐడీ కార్డులు అందించాలని, అదేవిధంగా ప్రతి ఐడి కార్డు వెనకాల సంబంధిత ఏపిఎం ఫోన్ నెంబర్లు ఉండాలని అధికారులను సూచించారు. కార్యక్రమానికి హాజరైన మహిళలకు ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. బస్సుల్లో మహిళలకు త్రాగునీరు, అల్పాహారం ఏర్పాటు చేయాలని అన్నారు. అన్ని బస్సులు ఒకే రూట్లో వరంగల్ చేరుకునేలా రూట్ మ్యాప్ ను సిద్ధం చేయాలన్నారు. బస్సులన్నిటికీ బ్యానర్లు సిద్ధం చేయాలి అన్నారు. మహిళలకు నర్సంపేటలో మధ్యాహ్నం మరియు రాత్రి భోజనం సౌకర్యాలు ఏర్పాటు చేయాలని దానికి తగిన చర్యలు చేపట్టాల్సిందిగా అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో పాల్గొనే మహిళల అందరి వివరాలు మరియు ఫోన్ నెంబర్లు నమోదు చేయాలన్నారు. అన్ని మండలాల్లోనే ఏపీఎంలు తమ పరిధిలోని ఉత్సాహవంతులైన మహిళా గ్రూపు సభ్యులను గుర్తించి ఈ కార్యక్రమానికి తీసుకురావాలని అన్నారు. మహిళలు కేవలం కార్యక్రమంలో పాల్గొనటం మాత్రమే కాకుండా అక్కడ వివిధ జిల్లాలు వారు ఏర్పాటుచేసిన స్టాల్ లను చూడడం ద్వారా మన జిల్లాలో కూడా ఆ ఆలోచన లు అభివృద్ధి చేసే అవకాశం ఉంటుందన్నారు. ఆర్టీసీ అధికారుల ను మహిళల తరలింపుకు అవసరమైన బస్సుల వివరాలు అందించాలని ఆదేశించారు. అన్ని మండలాల ఏపిఎం లు మరియు సీసీలు కార్యక్రమం అనంతరం మహిళలు ఎవరు మిగిలిపోకుండా అందరిని గమ్యస్థానాలకు చేర్చేలా చర్యలుచేపట్టాలని ఆదేశించారు. మహిళలు గమ్యస్థానం చేరుకునేంతవరకు వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలన్నారు. మహిళలందరూ పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు.

# జిల్లాలో ప్రశాంతంగా ముగిసిన గ్రూప్ 3 పరీక్షలు: జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**- 13478 అభ్యర్థులకు గాను 7166 మంది హాజరు,53.17 హాజరు శాతం నమోదు**

*కొత్తగూడెం ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:*

గ్రూప్ 3 పరీక్ష సోమవారంతో ముగిసింది. జిల్లా అధికారుల ప్రత్యేక పర్యవేక్షణలో గ్రూప్ త్రీ పరీక్షను కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య నిర్వహించారు. ఆదివారం ఉదయం 10 గంటల నుండి 12:30 వరకు ఒక పరీక్ష, మధ్యాహ్నం 3 గంటల నుండి 5:30 వరకు రెండవ పరీక్ష, సోమవారం ఉదయం 10 గంటల నుండి 12:30 వరకు మూడవ పరీక్ష నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 39 సెంటర్లలో పరీక్ష నిర్వహించగా కొత్తగూడెంలో 26 సెంటర్లు, పాల్వంచలో 13 సెంటర్లు ఏర్పాటు చేసారు. మొత్తం 13478 మంది



అభ్యర్థులకి గాను 7166 మంది హాజరయ్యారు, 6312 మంది గైర్హాజరయ్యారు ,53.17 హాజరు శాతం నమోదయింది. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్ పరీక్షా సరళని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పలు సెంటర్లను తనిఖీ చేశారు. అభ్యర్థులని క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరం పరీక్ష కేంద్రం లోనికి అనుమతించారు. బయోమెట్రిక్ విధానం ఉండడంతో అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి అర్ధగంట ముందే చేరుకున్నారు. వైద్య, పారిశుద్ధ్య, విద్యుత్ శాఖ అధికారులతో పాటు ఇతర శాఖల అధికారులు,సిబ్బంది అభ్యర్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేశారు. ఆర్టీసీ అధికారులు వివిధ ప్రాంతాల నుంచి కొత్తగూడెం, పాల్వంచల కు ప్రత్యేక బస్సులు నడిపారు. అధికారులు పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ సెంటర్లను మూయించారు. పోలీసు యంత్రాంగం పరీక్ష కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేసింది. ప్రతి అభ్యర్థిని తనిఖీ చేసిన అనంతరం మాత్రమే లోపటికి అనుమతించారు, ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్ష కేంద్రంలోకి అనుమతించలేదు. పరీక్షల నిర్వహణ కోసం అధికారులకు,సిబ్బందికి అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు శిక్షణ అందించారు. పరీక్ష నిర్వహణలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.

# మునుపెన్నడూ లేని విధంగా అభివృద్ధి జరుగుతోంది: కూనంనేని

***- రూ.1.70 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే***

***- మరో రూ.2.20 కోట్లతో పూర్తైన పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే***

*కొత్తగూడెం, నవంబర్ 18 - ప్రభాతవార్త:*

ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా కొత్తగూడెం పట్టణం మెరిసేలా..ఇక్కడి ప్రజలు మురిసేలా అభివృద్ధి చేసి మరింత స్ఫూర్తితో ముందుకు సాగుతానని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 16, 18, 21, 22వ వార్డులో రూ.1.70కోట్ల డిఎంఎఫ్ నిధులతో చేపట్టనున్న నిర్మాణం పనులకు శంకుస్థాపన, 17, 19వార్డుల్లో రూ.2.20కోట్లతో పూర్తయిన నిర్మాణాలను ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశాల్లో కూనంనేని మాట్లాడుతూ ప్రజల మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించామని, ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులు



చేపడుతున్నామన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 36వార్డుల్లో వివిధ పథకాల్లో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి పథకాలు, విద్యుత్ వంటి అభివృద్ధి పనులు ముమ్మరంగా చేపడుతున్నామని, ప్రజలకు గెలుపు ఫలాలు అందించడమే లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తున్నామన్నారు. నిర్లక్ష్యానికి గురైన కొత్తగూడెం నియోజకవర్గాన్ని మునుపెన్నడూ లేనివిధంగా అభివృద్ధి చేస్తున్నామని, విద్య, వైద్యం, విద్యుత్, రవాణా సౌకర్యం అంశాలపై ప్రేత్యేక దృష్టి సారించామన్నారు. జరుగుతున్న అభివృద్ధి పనుల నాణ్యతపై ప్రజలు దృష్టి సారించాలని, అధికారులు పనులను నిత్యం పర్యవేక్షించాలని, నాణ్యత లోపిస్తే చర్యలకు సిఫారసు చేస్తానని, సకాలంలో పనులు పూర్తి చేసి ప్రజలకు



అందుబాటులోకి తేవాలని సూచించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కమిషనర్ శేషాంజన్ స్వామి, డిప్యూటీ తహసీల్దార్ అంజద్ పాషా, డి ఈ రవికుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ చౌహన్, విదుత్ శాఖ అధికారులు, కౌన్సిలర్లు మాచర్ల రాజకుమారి, జి.కళ్యాణి, పి సత్యనారాయణా చారి, బండి నర్సింహా రావు, సత్యవతి, టి రాజ నళిని జయంతి, కంచర్ల జమలయ్య, భూక్య శ్రీనివాస్, ధర్మరాజు, యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, స్థానికులు, నాయకులు జి.నగేష్, మాచర్ల శ్రీనివాస్, నేరెళ్ల రమేష్, పల్లపోతు సాయి, బత్తుల నాగరాజు, పైడిపల్లి లక్ష్మీ, పోతు పురుషోత్తం, సత్యనారాయణ, ధన్రాజు, సర్వేశ్వర్ రావు, రాజేందర్, అమన్, ఇర్ఫాన్, జహీర్, అజయ్, సతీష్ పాల్గొన్నారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# ధ్వంసమైన డ్రైనేజీని పరిశీలించిన ఎమ్మెల్యే

**- నాణ్యతలోపం వల్లే డ్రైనేజీ ధ్వంసమైంది**

**- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**



*కొత్తగూడెం, నవంబర్ 18 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 21వ వారు మేదరబస్తీలో నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా నిర్మించిన డ్రైనేజి ద్వంసం అవడంతో స్థానికుల ఫిర్యాదుమేరకు కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు మంగళవారం ద్వంసమైన డ్రైనేజీని పరిశీలించారు. డ్రైనేజి పునర్నిర్మాణంకోసం సత్వరమే చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. డ్రైనేజి దుస్థితిపై మున్సిపల్ శాఖ అధికారులను మందలించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ నిర్మాణంలో నాణ్యత లోపించడం వల్లే డ్రైనేజి ద్వంసమైందని, ఇది ముమ్మాటికీ అధికారుల్లో పర్యవేక్షణ లోపం, కాంట్రాక్టర్ల అవినీతికి పాల్పడటం వల్లే లక్షలాది రూపాయల ప్రజాధనం వృధా అయిందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనుల్లో ఎలాంటి లోపాలు జరిగినా ఉపేక్షించేదిలేదన్నారు. కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మున్సిపల్ కమిషనర్ శేషాంజన్ స్వామి, అధికారులు వున్నారు.

# సమర్ధవంతంగా విధులు నిర్వహించేందుక శిక్షణ కార్యక్రమాలు దోహదపడతాయి



*కొత్తగూడెం, నవంబర్ 18 - ప్రభాతవార్త:*

యస్ పిసి ట్రైనింగ్ సెంటర్ కార్పోరేట్ నందు 78వ బ్యాచ్ సెక్యూరిటీ గార్డుల పున:శ్చరణ శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ తరగతులను జీఎం సెక్యూరిటీ లక్ష్మీనారాయణ ప్రారంభించి మాట్లాడారు. శిక్షణ అనేది ప్రతి సెక్యూరిటీ సిబ్బంది మెరుగైన వృత్తి నైపుణ్యంతో విధులు నిర్వహించేందుకు అవసరమని, అయితే ఏరియాలలో శిక్షణపై కొంత విముఖత చూపడం వలన ట్రైనింగ్ హాజరు శాతం పడిపోతున్నదని, శిక్షణ ద్వారా సెక్యూరిటీ విభాగములో రూపొందుతున్న నూతన అంశాలను తెలుసుకొని, సమర్ధవంతంగా తమ విధి నిర్వహణ చేయుటకు ఈ శిక్షణ కార్యక్రమాలు దోహదం చేస్తాయని, మరియు అన్ని గనులు, ఓపెన్ కాస్టులు, మరియు డిపార్టుమెంట్లపై ముందు వరసలో ఉండి విధులు నిర్వహిస్తున్నామని, ఏరియాలలో సెక్యూరిటీ సిబ్బంది అందరూ సమిష్టిగా కాలనీలలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరికీ ఆదర్శప్రాయంగా నిలుస్తున్నారని, మంచి ఆరోగ్యంగా ఉన్నపుడే మన విధులు సమర్ధవంతంగా నిర్వహించగలమని, కావున, రోజు శారీరక శ్రమ చేస్తూ మంచి ఆహార నియమాలు పాటిస్తూ అందరూ తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని తెలిపారు. ట్రైనింగ్ లో నేర్చుకున్న అంశాలను పాటిస్తూ, మంచి క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ, సింగరేణి తల్లికి, మంచి పేరు తీసుకువస్తూ, మీరందరు మంచి పేరు తెచ్చుకోవాలని, ఆధునిక విజ్ఞానాన్ని పునికి పుచ్చుకుని అన్ని డిపార్టుమెంట్లు, గనులపైన ఆక్సెస్ కంట్రోల్ (రాకపోకల నిర్వహణ) కఠినంగా నిర్వహిస్తూ, సింగరేణి ఆస్థులను, స్థలాలను, కాపాడాలని ఆదేశించారు. ట్రైనింగ్ అధికారి యం.డి. జాకీర్ హుస్సేన్, ట్రైనింగ్ ఇన్స్పెక్టర్ కె. సత్యనారాయణ పాల్గొన్నారు.

# ఇందిరాగాంధీ విగ్రహావిష్కరణను జయప్రదం చేయండి

## రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల



పాల్వంచ టౌన్, - ప్రభాతవార్త:

పాల్వంచ దమ్మపేట సెంటర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన దివంగత మాజీ ప్రధాని, స్వర్గీయ ఇందిరాగాంధీ విగ్రహావిష్కరణ ఈ నెల 19 వ తేదీన జరగనున్నదని, ఈ కార్యక్రమంలో కొత్తగూడెం నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలనీ డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు కోరారు. పాల్వంచ అయ్యప్పనగర్ లోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కొత్వాల మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య ముఖ్య అతిధిగా పాల్గొంటారన్నారు. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన విగ్రహావిష్కరణ తోపాటు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారని, కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కొత్వాల కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల రంగారావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జాలే జానకిరెడ్డి, మాజీ శ్రీగిది యర్రంశెట్టి ముత్తయ్య, మాజీ కౌన్సిలర్ కాల్వ భాస్కర్, సొసైటీ డైరెక్టర్లు కనగాల నారాయణరావు, యర్రంశెట్టి మధుసూదనరావు, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, చింతా నాగరాజు, కాపర్తి వెంకటాచారి, కొమర్రాజు విజయ్, చాంద్ పాషా, వాసుమల్ల సుందర్ రావు, పెంకె శ్రీను, పులి సత్యనారాయణ, మస్నా శ్రీను, పైడిపల్లి మహేష్, పాకలపాటి రోశయ్య చౌదరి, ఒలపల్లి రాంబాబు, ఉండేటి శాంతివర్ధన్, భార్గవ్, బాబూ నాయక్, శనగ రామచందర్ రావు, అడ్వకేట్ సంజీవ రావు, తదితరులు పాల్గొన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

## నృత్య పోటీల్లో పాల్వంచ విద్యార్థినుల ప్రతిభ



పాల్వంచ టౌన్, నవంబర్ 18 - ప్రభాతవార్త:

రాష్ట్రరాజధాని హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు వారి యూనివర్సిటీ ఆడిటోరియంలో ఆదివారం కార్తీక మాస నృత్య ప్రదర్శనలు రాష్ట్రస్థాయిలో నిర్వహించారు. ఆ ప్రదర్శనలో పాల్వంచనుండి సంతోషిమాత నాట్య నిలయం నుండి నాట్య గురువులు వరలక్ష్మీ ఆధ్వర్యంలో 21 మంది శిష్య బృందంచే అక్కడ ప్రదర్శన ఇచ్చారు. వీరు కనపరిచిన అత్యుత్తమైన ప్రదర్శనకి పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ, ఎగ్జామ్‌నర్, నాట్యకళమయూరి డాక్టర్ ప్రసన్న రాణి చేతులమీదుగా త్రిపురి, బుక్ ఆఫ్ రికార్డ్ గుర్తింపు సర్టిఫికెట్లు ఇచ్చి, గురువు వరలక్ష్మీకి అవార్డు ప్రధానోత్సవం చేసి సత్కరించారు

## గనులలో అనుమతించబడిన పేలుడు పదార్థాల వినియోగంపై అవగాహన సదస్సు



రుద్రంపూర్, నవంబర్ 18 - ప్రభాతవార్త:

కొత్తగూడెం ఏరియా ఆర్.సి.ఓ.ఎ క్లబ్ నందు సోమవారం నాడు " గనులలో అనుమతించబడిన పేలుడు పదార్థాల వినియోగం పై అవగాహన సదస్సు" ఉమేష్ ఏం సావర్కర్ (డైరెక్టర్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ సౌత్ సెంట్రల్ జోన్), డీడీఎంఎస్ సనత్ కుమార్, శ్రీ కమలేష్ కుమార్ వర్మ ఆధ్వర్యంలో, ఏరియా జీఎం ఎం. షాలేం రాజు అధ్యక్షతన కొత్తగూడెం ఏరియా అధికారులకు, సుపర్వైజర్లకు ఈ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. అనంతరం డీడీఎంఎస్ అధికారులు మాట్లాడుతూ... అనుమతించబడిన పేలుడు పదార్థాలు మరియు డిటోనేటర్ల నాణ్యత, భద్రత మరియు పని తీరు లక్షణాలకు అనుకూలంగా ఉన్నట్లు నిర్ధారించుకున్న తరువాతనే పేలుడు పదార్థాలను ఉపయోగించుకోవాలని సూచనలు చేశారు. బ్లాస్టింగ్ సమయంలో రక్షణ సూత్రాలు పాటిస్తూ ప్రమాదం జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. బ్లాస్టింగ్ విధులు నిర్వహించు ఉద్యోగులు సిస్టమాటిక్ ఆపరేషన్ ప్రొసీజర్ (ఎస్ఏపీ) తప్పకుండా పాటించవలసినదిగా కోరడమైనది. బ్లాస్టింగ్ విధుల్లో పాల్గొనే ఉద్యోగులు మరియు కాంట్రాక్ట్ కార్మికులకు సరియైన శిక్షణ ఇవ్వవలసినదిగా కోరడమైనది. బ్లాస్టింగ్ నిర్వాహణలో సూపర్వైజర్ పూర్తి బాధ్యత వహించవలసి ఉంటుంది. బ్లాస్టింగ్ సమయంలో ఎటువంటి ప్రమాదాలు జరుగకుండా తగు నివారణ చర్యలు తీసుకోవలసిందిగా సూచనలు చేయడం జరిగింది. అనంతరం ఏరియాజీఎం ఎం.షాలేం రాజు మాట్లాడుతూ.. సింగరేణి నందు డైరెక్టర్ జనరల్ ఆఫ్ మైన్స్ సేఫ్టీ వారిచే ఆమోదించబడిన పేలుడు పదార్థాలు మరియు డిటోనేటర్లను బొగ్గు బ్లాస్టింగ్ చేయడం కొరకు ఉపయోగించడం జరుగుతుంది. ఉత్పత్తి ఉత్పాదకతతో పాటు రక్షణ పట్ల పని ప్రదేశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రమాదరహిత ఉత్పత్తి కొరకు పటిష్టంగా ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. తద్వారా కొత్తగూడెం ఏరియా లో ప్రమాదములను పూర్తిగా నివారించడం జరుగుతుంది. యాజమాన్యము అన్ని రకాల రక్షణ చర్యలు తీసుకున్నప్పటికీ వ్యక్తిగతంగా గాని, భౌగోళికంగా గాని, ఏదైనా ప్రమాదం జరిగే సూచనలు ఉంటే దానిని ముందుగానే పసిగట్టి అధికారుల దృష్టికి తీసుకురావాల్సిన బాధ్యత క్షేత్రస్థాయిలో పనిచేసే వర్క్ ఇన్స్పెక్టర్లు మరియు సూపర్వైజర్ల పై ఎంతో బాధ్యత ఉంటుంది కాబట్టి వారు పనిప్రదేశాలలో పనిచేసే కార్మికులకు ఎప్పటికప్పుడు రక్షణ పాటించవలసిన ఆవశ్యకతపై తగు సూచనలు చేస్తూ ఉండాలని జీఎం సూచించారు. ఈ కార్యక్రమంలో జీఎం సేఫ్టీ కే. జీ తివారి, ఎస్ఓటు జీఎం జీవీ కోటిరెడ్డి, ఇంచార్జ్ ఏరియా ఇంజనీర్ సూర్యనారాయణ రాజు, ఏజెంట్ బి రవీందర్, పిఓలు శ్రీ రమేష్, ప్రహ్లాద్, ఏరియా రక్షణ అధికారి ఎం.వెంకటేశ్వరరావు, డీజీఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, ఏరియా సెక్యూరిటీ అధికారి వి.శ్రీనివాస్, అన్ని గనుల మేనేజర్లు, సేఫ్టీ అధికారులు తదితర ఉన్నత అధికారులు, అధికారులు, సుపర్వైజర్లు, ఆఫ్ లోడింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సులు

రుద్రంపూర్, నవంబర్ 18 - ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలం ధన్బాద్ గ్రామపంచాయతీలో టూ టౌన్ సిఐ రమేష్, ఎస్ఐ షహనాలు తమ సిబ్బందితో కలిసి మత్తు పానీయాలు, మాదకద్రవ్యాలు, గంజాయి లాంటి వాటిని వేర్లతో సహా పీకిలించేందుకు ప్రత్యేక చొరవ చూపిస్తున్నారు. ఇట్టి మాదకద్రవ్యాలను వాడటం వల్ల మన శరీరంలో వచ్చే దుష్ప్రభావాలను వివరించారు. అదేవిధంగా దేశాన్ని ముందుకు నడిపించే యువత మత్తు పదార్థాలకు బానిసై తమ జీవితాన్ని కోల్పోతున్నారనిన్నారు. ఈ మాదకద్రవ్యాలను సేవించేవారు, అమ్మే వారిని నేరుగా పట్టించేందుకు డిపార్ట్మెంట్ ఒక శునకాన్ని ఏర్పాటు చేశారని, ఆ శునకం సహాయంతో గతంలో కోట్లాది సరుకు పట్టుకున్నామని ఇప్పుడు మన గ్రామాలకి కూడా వస్తుందని ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. అదేవిధంగా ఈ గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తద్వారా గ్రామంలో జరిగే కార్యక్రమాలుతమ దృష్టికి వస్తాయనితామేస్వయంగా పర్యవేక్షిస్తామని తెలిపారు. తమ వంతుగా పోలీస్ వారికి సహాయపడాలని కోరారు. కొత్త వ్యక్తులు ఎవరైనా గ్రామంలో తిరిగితే వెంటనే వారికి తెలియజేయాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జేమ్స్ సునీల్, కీర్తి కుమార్, నగేష్, నాగరాజు, బైపల్లి శంకర్, రచ్చ రవి, బంటి, సునీల్ పాండే, శ్రీరాములు, సీతారాములు, నవీన్, చెరుపల్లి శ్రీను పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికులకు మెరుగైన వైద్య సౌకర్యం కల్పించాలి



కొత్తగూడెం టౌన్, నవంబర్ 18 - ప్రభాతవార్త:

సింగరేణిలో అండర్ గ్రౌండ్/ ఓపెన్ కాస్ట్ లలో పనిచేసే కార్మికులకు ప్రకృతికి విరుద్ధంగా పనిచేస్తున్నందున వృత్తిపరమైన జబ్బులతోపాటు ఇతర ప్రాణాంతకమైన డబ్బులుతో సతమతమవుతున్న కార్మికులకు సరైన వైద్యం అందక అనేక ఇబ్బందులు పడుతున్నారని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు తో కూడిన బృందం డైరెక్టర్ పా వెంకటేశ్వర్ రెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందించారు. కార్మికులు సరైన వైద్యం లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని వాటిని వెంటనే పరిష్కరించాలని కోరిన మేరకు డైరెక్టర్ స్పందిస్తూ కార్పొరేట్ హాస్పటల్ కు రిఫర్ చేసే సందర్భంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆన్లైన్లో వైద్యం చేకూరే విధంగా వెంటనే సర్క్యులర్ జారీ చేసేందుకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సింగరేణి సంస్థ అనేక అవార్డులు పొందు తున్న కంపెనీ లో పనిచేస్తున్న కార్మికులకు వైద్య సౌకర్యం అందించటంలో యజమాన్యం నిర్లక్ష్యం వహిస్తున్నది కార్మికులకు వైద్య సౌకర్యం అందించడానికి ఈ వ్యవస్థను ప్రాక్షాలన చేయాల్సిన అవసరం ఉన్నదని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు కోరుతున్నది. సింగరేణి హాస్పిటల్స్ లో డాక్టర్లు, స్పెషలిస్టులు, మరియు సిబ్బంది సరిపడ లేనందువల్ల కార్మికుల కు సరైన వైద్యం అందక తమ విలువైన ప్రాణాలను కోల్పోతున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కొత్తగూడెం బ్రాంచ్ జి రాజారావు యూనియన్ రాష్ట్ర నాయకులు సూరం ఐలయ్య తో పాటు ప్రభాకర్ రావు పాల్గొన్నారు

## కాంట్రాక్ట్ కార్మికులకు వెంటనే జీతాలు చెల్లించాలి



కొత్తగూడెం టౌన్, నవంబర్ 18 - ప్రభాతవార్త:

సింగరేణి కాంటాక్ట్ కార్మికులకు ప్రతినెల ఏడో తారీఖు లోపున జీతాలు చెల్లించాలని సింగరేణి యాజమాన్యం కాంట్రాక్టర్లకు ఉత్తర్వులు ఇచ్చినప్పటికీ కాంట్రాక్టర్లు చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనీ, వేతనాలు సకాలంలో చెల్లించడం లేదని, పే స్లిపులు కూడా ఇవ్వడం లేదని భూక్యా రమేష్ అన్నారు. కాంట్రాక్టు కార్మికులు శ్రమనంత ధారపోసి ఉదయం నుంచి సాయంత్రం వరకు కష్టపడి పని చేస్తుంటే సకాలంలో జీతాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రతి నెల ఏడవ తారీకు లోపు జీతాలు చెల్లించాలని ఎన్నిసార్లు వినతి పత్రాలు ఆందోళన పోరాటాలు చేసినప్పటికీ కాంట్రాక్టు కార్మికుల పట్ల అత్యంత నిర్లక్ష్య వైఖరిని ఆవలంబిస్తున్నారని ఆయన అన్నారు. సింగరేణి యాజమాన్యం దృష్టికి పదేపదే తీసుకెళ్తున్నప్పటికీ కాంట్రాక్టర్లను సింగరేణి యాజమాన్యం పిలిపించి చర్చలు జరిపి ప్రతి నెల ఏడవ వ తారీకు లోపు ఇవ్వాలని నిర్ణయాన్ని అమలు చేయకపోతే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సింగరేణి కాంట్రాక్టు కార్మికులు సంఘం బ్రాంచ్ అధ్యక్షులు శ్యామ్ భాస్కర్ సక్రం ప్రభాకర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ టెంపుల్‌లో కార్తీక సోమవారం పూజలు

కొత్తగూడెం టౌన్, నవంబర్ 18 - ప్రభాతవార్త:



దేవాదాయ ధర్మాదాయ శాఖ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం పట్టణంలో వేంచేసియున్న శ్రీ విజయ విఘ్నేశ్వర స్వామివారి దేవస్థానములో ఉన్న దుర్గామల్లేశ్వర స్వామివారికి కార్తీక మాసమును పురస్కరించుకొని సోమవారం ప్రత్యేక పూజలు చేశారు. మూడవ సోమవారము కావడంతో విఘ్నేశ్వర పూజ, మహన్యస పూర్వక రుద్రాభిషేకాలు, శ్రీ స్వామివారి అలంకరణ, సా.06.30 ని.లకు నక్షత్ర హారతి, ఆకాశ దీపారాధన, దీపోత్సవము, సహస్ర జ్యోతిర్లింగార్చన మొదలగు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించినారు.

# మా కుటుంబానికి న్యాయం చేయండి

## ఐఆర్ఈపి క్రెడిట్ క్యాపిటల్ బ్రాంచ్ ఎదుట కుటుంబం నిరస

*మధిర నవంబర్ 18 ప్రభాతవార్త*

తమ కుటుంబానికి రుణాన్ని మంజూరు చేసేందుకు తమతో చర్చించి అంగీకరించిన నిబంధనలు పాటించకుండా తమను మోసం చేశారని, తమకు జరిగిన అన్యాయం పై విచారణ చేసి న్యాయం జరిపించాలని బాధిత కుటుంబం సోమవారం ఫైనాన్స్ బ్యాంకు కార్యాలయం ఎదుట నిరసనకు దిగింది. సిపిఎం పార్టీ మండల కమిటీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నాయకులు మందా సైదులు, పడికంటి మురళి పాపినేని రామ నరసయ్య, వద్రనపుమధు లతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మండల పరిధిలోని రాయపట్నం గ్రామానికి చెందిన కేతినేని రాజేశ్వరి అనే బాధితురాలు వెల్లడించిన వివరాల ఇలా ఉన్నాయి. పట్టణానికి చెందిన ఐఆర్ఈపి క్రెడిట్ క్యాపిటల్ బ్యాంక్ బ్రాంచ్ కు చెందిన ఏజెంట్లు తమ ఇంటికి వచ్చి తమకు తన తండ్రి గూగుల్లో వెంకటేశ్వర్లు ఇందుకు గాను ష్యూరిటీగా తనను ఉండాలని, ఇందుకుగాను తాను గేదెల పాలను అమ్ముకొనిపాడి ద్వారా ఆదాయాన్ని పొందుతున్నానని ఇతర మార్గాల ద్వారా రుణాన్ని తీర్చే అర్హత ఉన్నదని పేర్కొంటూ




అవసరమైన పత్రాలను తయారు చేసుకుని తమతో సంతకాలు పెట్టించుకున్నారని తెలిపింది. అయితే సదరు ఏజెంట్లు ఇచ్చిన రుణాన్ని ఏడాది కాలం పాటు చెల్లించుకుంటూ వస్తున్నామని ఈ క్రమంలో ఇటీవల తన తండ్రి మృతి చెందాడని అయితే రుణం తీసుకున్న వ్యక్తి కి ఇన్సూరెన్స్ చేయడం జరుగుతుందని అనారోగ్యంతో ఉన్న తన తండ్రి కి రుణాన్ని ఇచ్చే క్రమంలోనే సదరు ఏజెంట్ తమకు వెల్లడించడం జరిగిందని బాధితురాలు తె లిపింది. రెండు నెలల క్రితం తన తండ్రి మృతి చెందాడని, బ్యాంకు వారు ఇది తెలుసుకొని తన వద్దకు వచ్చి రుణాన్ని చెల్లించాలని ఒత్తిడి చేస్తున్నారని, తన కూలి చేసుకొని ఒక కుమారునితో జీవిస్తున్నానని తెలిపింది. తన తండ్రి పేరు మీద ఇచ్చిన రుణాన్ని తన పేరు మీద ఇచ్చినట్లుగా ప్రస్తుతం బ్యాంకు యంత్రాంగం చెబుతున్నదని, నిరక్షరాశులమైన తమ పట్ల అవసరం లేకుండా రుణాన్ని ఇవ్వడమే కాక వారికి అనుకూలమైన రీతిలో పత్రాలను తయారు చేసుకొని తనను అప్పు తీర్చాలంటూ ఇంటికి వచ్చి అవమానకర విధంగా వ్యవహరిస్తున్నారని, తనకు న్యాయం చేయాలంటూ కుటుంబ సభ్యులు గ్రామస్తులు కలిసి ఆమె బ్యాంకు ఎదుట నిరసనకు దిగింది. ఈ విషయమై సదరు బ్యాంకు యంత్రాంగం చేసిన తప్పిదానికి కుటుంబాన్ని బజారుకీడ్చే విధంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, వితంతువుగా కూలి పని చేసుకుని జీవనం సాగిస్తున్న బాధితురాలు పట్ల వేధింపులను నిలిపివేయాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. అయితే ఈ విషయమై స్పందించేందుకు సదరు బ్యాంకు బ్రాంచ్ మేనేజర్అందుబాటులో లేకపోవడం, లోను రుణాన్ని మంజూరు చేసిన సందర్భంలో ఉన్న ఏజెంట్లు మేనేజర్ ప్రస్తుతం వేరే ప్రాంతంలో విధులు నిర్వహిస్తుండడంతో ఈ విషయమై విచారణ చేయిస్తామని అందుబాటులో ఉన్న సిబ్బంది వెల్లడించడంతో తాత్కాలికంగా నిరసనలను విరమించినట్లు సిపిఎం నాయకులు వెల్లడించారు.

# త్యాగాల పునాదుల తో నిర్మితమైన పార్టీ సిపిఐ

*మధిర నవంబర్ 18 ప్రభాతవార్త*

త్యాగాల పునాదులపై నిర్మితమై పేద బడుగు బలహీన వర్గాల కార్మిక కర్షకులు రైతుకూలీల కోసం పోరాటం చేస్తున్న పార్టీ సిపిఐ అని ఆ పార్టీ జిల్లా బాధ్యులు జమ్మల జితేందర్ రెడ్డి, బెజవాడ రవిబాబు అన్నారు. .సోమవారం మున్సిపాలిటీ పరిధి మడుపల్లి సిపిఐ కార్యాలయం అజయ్ భవనం వద్ద పార్టీ కౌన్సిల్ సమావేశం సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన జమ్ముల జితేందర్ రెడ్డి, బెజవాడ రవిబాబు స్థానిక కార్యకర్తలు నాయకులకు పార్టీ సభ్యత్వాలను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సిపిఐ పార్టీకి వందేళ్ల చరిత్ర ఉన్నదన్నారు. మరో వందేళ్లైనా చెక్కు చెదరకుండా ప్రజాక్షేత్రంలో మనగలుగుతామన్నారు. ఈ ఏడాది డిసెంబర్ 26నాటికి సిపిఐ వందేళ్ల వసంతాలు పూర్తి చేసుకుంటున్న తరుణంలో ఉత్సవాలని వాడవాడలా ఘనంగా నిర్వహించాలని, పార్టీ చరిత్రను, త్యాగాలను ప్రజలకు వివరించడంతోపాటు అమరులకు ఘన నివాళులర్పించాలని సూచించారు. అలాగే పార్టీ సభ్యత్వ సేకరణను వేగవంతంగా పూర్తి చేసి పార్టీ వంద వసంతాల ఉత్సవాలకు సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ



కార్యక్రమంలో ఏఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్, సిపిఐ నాయకులు రహీం, సిపిఐ జిల్లా సమితి సభ్యులు పెరుమాళ్ళపల్లి ప్రకాశరావు, రైతు సంఘం మండల అధ్యక్షులు పంగ శేషగిరిరావు, సిపిఐ మడపల్లి గ్రామ శాఖ కార్యదర్శి శిలువేరు శ్రీనివాసరావు, సిపిఐ మండల నాయకులు అన్నవరపు సత్యనారాయణ, రంగు నాగ కృష్ణ, పున్నవెల్లి అప్పారావు, జల్ల బ్రహ్మం, ఎస్ కే కొండ తదితరులు పాల్గొన్నారు.

# సినిమా హాలు సెంటర్లో రింగ్ ఏర్పాటుకు మోక్షం ఎన్నడు.?

*బోనకల్, ప్రభాతవార్త*

మండల కేంద్రంలో వైరా జగ్గయ్యపేట ప్రధాన రహదారి అయిన సినిమా హాల్ సెంటర్ వద్ద రింగు ఏర్పాటుకు మోక్షం ఎన్నడూ అని ప్రజలు ఎదురుచూస్తున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రదేశంలో వాహనదారులు అతి వేగంగా పరిమితికి మించి నడుపుతున్నారు. ఈ సెంటర్లో 50 అడుగుల దూరంలో గ్రామపంచాయతీ కార్యాలయం, ఎస్బిఐ బ్యాంకు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చెక్ పోస్ట్, సూపర్ మార్కెట్, హోటళ్ళు ఉన్నాయి. ఆ యొక్క ప్రదేశం ఎల్లప్పుడూ జనసంద్రోహంతో రద్దీగా ఉంటుంది. ఈ సెంటర్లో రింగు ఏర్పాటు చేయని పక్షంలో భారీ ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. దీనికి తోడు నిబంధనలకు విరుద్ధంగా హోటళ్ల వద్ద వాహనదారులు రోడ్లపైనే వాహనాలు నిలుపుతున్నారు. దీనితో వైరా జగ్గయ్యపేట ప్రధాన రహదారిపై నడిచే వాహనాలకు తీవ్ర ఇబ్బందికరంగా మారింది. ఈ సినిమా హాలు సెంటర్లో రింగు ఏర్పాటుకు ఎవరు పట్టించుకోవడంలేదని స్థానికులు అంటున్నారు.



మూడు రోడ్లు కలిసే జంక్షన్లో రింగు ఏర్పాటు చేయని పక్షంలో ఈ సెంటరు ప్రమాదాలకు నిలయంగా మారుతుందని గ్రామ ప్రజలు అంటున్నారు. దీనికి తోడు ఈ సెంటర్లో ప్రభుత్వ స్థలంలో అక్రమ కట్టడాలతో రోడ్లను మూసేస్తున్న అధికారులు ఎవరు పట్టించుకోవడం లేదని అక్కడి స్థానికుల మాట. ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఆనాటి మదిర నియోజకవర్గ శాసనసభ్యులు గా భట్టి విక్రమార్క ప్రభుత్వ విప్ గా ఉన్నప్పుడు ప్రభుత్వంపై ఎన్నో ఒత్తిడిలు తెచ్చి బోనకల్ మండల కేంద్రానికి ఫ్లై ఓవర్ తెచ్చిన ఘనత ఉన్నది. గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఫ్లై ఓవర్ గురించి గానీ, ఫ్లై ఓవర్ పై విద్యుత్ దీపాల గురించి గానీ, సినిమా హాల్ సెంటర్లో రింగు ఏర్పాటు గురించి గానీ పట్టించుకున్న పాపాన లేదని ప్రజలు అంటున్నారు. ఇప్పుడు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే మధిర నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న విషయం అందరికీ తెలిసిందే. ఇప్పుడుకూడాఆనాడుకాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన ఫ్లైఓవర్ పై మర లా ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే విద్యుత్ దీపాలు కూడా ఏర్పాటు అయ్యే దిశగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి కార్యాచరణ చేపడుతున్నారని ప్రజలు అనుకుంటున్నారు. ఈ సినిమాలు సెంటర్లో రింగు ఏర్పాటు కూడా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తోనే సాధ్యమవుతుందని మండల ప్రజలు అనుకుంటున్న మాట. దీనికి తోడు సినిమాలు సెంటర్లో కూడా రింగు ఏర్పాటు అయ్యే విధంగా మండల నాయకులు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకువెళ్లి రింగు ఏర్పాటుకు కృషిచేసి ప్రమాదాలు జరగకుండా నివారించే విధంగా కృషి చేయాలని బోనకల్ గ్రామ ప్రజలు నాయకులను కోరుతున్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## సువర్ణపురంలోని పత్తి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన పోలీస్ కమిషనర్

*ముదిగొండ: ప్రభాతవార్త*



సువర్ణపురం గ్రామంలోని ఉష్కశ్రీ కాటన్ జిన్నింగ్ మిల్ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) పత్తి కొనుగోలు కేంద్రాన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆకస్మికంగా సందర్శించారు. పత్తి కొనుగోలు, పత్తి ట్రాన్స్ పోర్ట్, బిల్లులు తదితర అంశాలపై రైతులతో నేరుగా మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఏలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా పత్తి తేమ శాతాన్ని పరిశీలించారు. సీసీఐ లో కొనసాగుతున్న ప్రక్రియలో ఏలాంటి సమస్యలు లేకుండా ప్రశాంతంగా ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ముదిగొండ ఇన్స్పెక్టర్ మురళీ పాల్గొన్నారు.

## రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

*మధిర నవంబర్ 18 ప్రభాతవార్త*



మధిర మోటమర్రి రైల్వే స్టేషన్ల మధ్య గూడ్స్ రైలు కిందపడి ఒక వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన సోమవారం జరిగింది. జి ఆర్ పి అవుట్ పోస్ట్ ఇంచార్జ్ ఎస్ వేణుగోపాల్ రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మధిర మోటమర్రి రైల్వే స్టేషన్ ల మధ్యన 528/1214 దిగువ మెయిన్ లైన్ రైలు పట్టాలపై వెళుతున్న దీవి రీ గూడ్స్ రైలు బండి కింద పడి ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలం విభరింతలపాడు గ్రామానికి చెందిన కొత్త శ్రీనివాసరావు(60) బలవన్మరణానికి పాల్పడినట్లు తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు కుటుంబ కలహాలు కారణంగా ఆత్మహత్య చేసుకొని మరణించినాడని విచారణలో తెలిసినట్లు ఆయన పేర్కొన్నారు. ఇట్టి కేసును ఖమ్మం జి.ఆర్.పి. ఎస్ ఐ, శ్రీ పి. భాస్కర రావు నమోదు చేయగా, ఎస్సీ వేణుగోపాల్ రెడ్డి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మృత దేహాన్ని రైలు పట్టాల నుండి మధిర ఆర్కే ఫౌండేషన్ బాధ్యుడు దోర్నాల రామకృష్ణ సహాయంతో ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీ కి తరలించడం జరిగినట్లు హెచ్ సి తెలిపారు.

## ఇందిరమ్మ ఇళ్లను తక్షణమే మంజూరు చేయాలి

*బోనకల్: ప్రభాతవార్త*

గూడు పేదల చిరకాల కల అని, ఇందిరమ్మ ఇళ్లను తక్షణమే మంజూరు చేసి పేదలను అదుకోవాలని సిపిఐ, సిపిఎం మండల కార్యదర్శులు యంగల ఆనందరావు, కిలారి సురేష్ లు ప్రజావాణిలో సోమవారం ప్రత్యేక అధికారులను కోరారు. . గడిచిన దశాబ్ద కాలంలో కేసీఆర్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ కు చెప్పిన తీరు, వాస్తవానికి పొంతన లేదని అన్నారు. నేటి ప్రజాపాలన ప్రభుత్వముగా చెప్పుకునే ప్రభుత్వం దీపావళికి ఇండ్లకు ముగ్గులు పోస్తామని, పేదలకు దీపావళి కానుక ఇస్తామని, ఈ నెల 5, 6 తేదీల నుంచి దరఖాస్తులను స్వీకరించి గ్రామసభల్లో లబ్ధిదారులను ఎంపికచేస్తామని మభ్యపెడుతూ పేదలను మనోవేదన గురి చేస్తున్నారని విమర్శించారు. మార్చి నెలలో ఇండ్ల పథకాన్ని ప్రారంభించిన ప్రభుత్వం ఏడు నెలలు పూర్తయి, ఎనిమిదో నెల నడుస్తున్నా ఇంతవరకు ఒక్క అడుగు కూడా ముందుకు వేయకపోవడడం ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనమని అన్నారు. నాటి కెసిఆర్ ప్రభుత్వం, నేటి ప్రజాపాలన ప్రభుత్వము ఇళ్ల మంజూరులో చిత్తశుద్ధితో పనిచేయడం లేదని అన్నారు. ఇప్పటికైనా ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేసి పేదలను ఆదుకోవాలని, లేనియెడల పేదలను పెద్ద ఎత్తున సమీకరించి ప్రభుత్వంపై పోరాడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకెన పవన్, సిపిఐ నాయకులు గుంపుల జయరాజు, సిపిఎం నాయకులు చింతల ఏడుకొండలు, సిపిఐ యూత్ నాయకులు జి మనీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో లగచర్ల బాధితుల పక్షాన బీఆర్ఎస్ ఫిర్యాదు

## పలువురు బీఆర్ఎస్ నేతలతో కలిసి వెళ్లిన వద్దిరాజు రవిచంద్ర

ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి




రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, కె.ఆర్.సురేష్ రెడ్డి, దీవకొండ దామోదర్ రావులు పలువురు బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఢిల్లీలో జాతీయ మానవ హక్కుల, ఎస్సీ, ఎస్టీ, మహిళా కమిషన్స్ కు లగచర్ల బాధితుల పక్షాన వినతిపత్రాలు సమర్పించారు. తెలంగాణలోని వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం లగచర్ల పరిసర గ్రామాలు, గిరిజన తండాలలో ఫార్మా కంపెనీల ఏర్పాటుకు రైతులకు ఏ మాత్రం ఇష్టం లేకున్నా కూడా ప్రభుత్వం బల వంతంగా భూములు స్వాధీనం చేసుకుంటున్నదని సోమవారం కమిషన్స్ కార్యాలయాలను సందర్శించి బాధితులతో కలిసి ఫిర్యాదు చేశారు. ఎంపీలు రవిచంద్ర, సురేష్ రెడ్డి, దామోదర్ రావు, మాజీ ఎంపీ మాలోతు కవిత, ఐపీఎస్ మాజీ అధికారి ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ తదితర ప్రముఖులు మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్ విజయ భారతి, ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వానా, ఎస్టీ కమిషన్ సభ్యులు నిరుపమ్ చక్మా, మహిళా కమిషన్ అధికారులను కలిసి బాధితుల కు అన్యాయం జరుగకుండా, నష్టం వాటిల్లకుండా చూడాలని కోరారు. భూములు ఇవ్వడానికి తాము సిద్ధంగా లేకపోవడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆయన సోదరులు పోలీసుల చేత భయపెట్టిస్తున్నారని, మగవాళ్లను అక్రమంగా కేసులు పెట్టి అరెస్టులు చేసి జైళ్లో పడేశారని, బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నామని గిరిజనులైన బాధిత మహిళా రైతులు ఆ యా జాతీయ కమిషన్స్ దృష్టికి తీసుకువచ్చారు. బీఆర్ఎస్ ఎంపీలు రవిచంద్ర, సురేష్ రెడ్డి, దామోదర్ రావు, మాజీ ఎంపీ కవిత, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ఐపీఎస్ మాజీ అధికారి ప్రవీణ్ కుమార్ తదితర ప్రముఖుల ఆధ్వర్యాన వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోవా లక్ష్మీ, మాజీ ఎమ్మెల్యేలు రవీందర్ కుమార్, హరిప్రియ హరిసింగ్ నాయక్, పార్టీ ప్రముఖులు తుల ఉమ, రాంచందర్‌నాయక్, రూప్ సింగ్ ఉన్నారు.



# నేడు నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణకు హాజరై అభిప్రాయాలు తెలపాలి

## కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### నేడు ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బిసి కమిషన్ ప్రతినిధుల బృందంచే ప్రజాభిప్రాయ సేకరణ

ఖమ్మం, నవంబర్ 18, ప్రభాత వార్త: నేడు (నవంబర్19) ఉదయం 10.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బిసి కమిషన్ ప్రతినిధుల బృందంచే నిర్వహించు ప్రజాభిప్రాయ సేకరణలో ఉమ్మడి ఖమ్మం (భద్రాద్రి కొత్తగూడెం) జిల్లాలకు చెందిన ఆయా రాజకీయ పార్టీలు, సంఘాలు, ప్రజలు పాల్గొని తమ అభిప్రాయాలను తెలపాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బిసి వర్గాల విద్య, ఉద్యోగాలు, రాజకీయ, ఆర్థిక, సామాజిక అవసరమైన రిజర్వేషన్ల దామాషాను పేర్కొనే విషయంలో ఆసక్తి కలిగిన ఆయా రాజకీయ పార్టీలు, సంఘాలు, ప్రజల అభిప్రాయాలను తెలుసుకునేందుకు వీలుగా తెలంగాణ బిసి కమిషన్ ప్రతినిధుల బృందం నేడు ఖమ్మంకు రానుందని కలెక్టర్ అన్నారు. అభిప్రాయాలు తెలియజేయాలనుకునే వారు రాతపూర్వక సమర్పణలు, అభ్యర్థనలను నేరుగా సమర్పించవచ్చని కలెక్టర్ అన్నారు. వ్రాతపూర్వక సమర్పణలు, అభ్యర్థనలు మొదలగునవి ఆరు సెట్లలో వెరిఫికేషన్ అఫిడవిట్ తో పాటుగా (రూ. 20/ నాన్‌జ్యుడిషియల్ స్టాంపు పేపరుపై) నిర్దేశిత నమూనాలో తెలుగు లేదా ఆంగ్ల భాషలో ఇవ్వాల్సి ఉంటుందని, వారి వాదనలకు మద్దతుగా వారి వద్ద ఉన్న సమాచారం, మెటీరియల్, సాక్ష్యాలను, సంబంధిత కేసుల వివరాలను పేర్కొంటూ, సమర్పణలు, అభ్యర్థనలు, సలహాలు, ఆక్షేపణలను కమిషన్ కు సమర్పించవచ్చని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# జర్నలిస్టులకు 20 నుంచి హౌసింగ్ సొసైటీ సభ్యత్వాలు

## సొసైటీ పూర్తిస్థాయి కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

### ఉపాధ్యక్షులుగా మైసా పాపారావు, కార్యదర్శిగా బొల్లం శ్రీనివాస్, కోశాధికారిగా వెన్నబోయిన సాంబశివరావు



ఖమ్మం, నవంబర్ 18, ప్రభాతవార్త: ఇండ్ల స్థలాలకోసం దశాబ్దాల కాలంగా ఎదురుచూస్తున్న జర్నలిస్టులకు హౌసింగ్ సొసైటీ సభ్యత్వం ఇవ్వనున్నట్లు స్తంభాద్రి జర్నలిస్ట్ మ్యూచువల్లీ ఎయిడెడ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ అధ్యక్షులు కనకం సైదులు తెలిపారు. స్తంభాద్రి జర్నలిస్ట్ మ్యూచువల్లీ ఎయిడెడ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ సర్వసభ్య సమావేశం సోమవారం జిల్లా పరిషత్ గెస్ట్ హౌస్‌లో సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు మాట్లాడుతూ... జర్నలిస్టులకు నవంబర్ 20వ తేదీ నుండి సీనియార్టీ ప్రాధాన్యత క్రమంలో హౌసింగ్ సొసైటీ సభ్యత్వాన్ని ఇవ్వాలని నిర్ణయించడం జరిగిందన్నారు. ఖమ్మం జర్నలిస్ట్ సోదరులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఇంటిస్థలం కల నెరవేర్చేందుకు స్తంభాద్రి జర్నలిస్టు సొసైటీ మరో అడుగు ముందుకు వేసిందన్నారు. గత కొంత కాలంగా సొసైటీలో ఖాళీగా ఉన్న పదవులను ఈ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ నూతన కమిటీ సొసైటీ ఉపాధ్యక్షులుగా మైసా పాపారావు, కార్యదర్శిగా బొల్లం శ్రీనివాస్, కోశాధికారిగా వెన్నబోయిన సాంబశివరావులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో సొసైటీ పూర్తిస్థాయి కార్యవర్గం కొలువు తీరిందన్నారు. ఇప్పటికే స్వీకరించిన దరఖాస్తులను సీనియారిటీ ప్రాధాన్యత కలిగిన వర్కింగ్ జర్నలిస్టులకు సముచితస్థానం కల్పిస్తూ తక్షణం స్క్రూటినీ ప్రక్రియను చేపట్టాలని సొసైటీ తీర్మానించిందన్నారు. నూతనంగా ఎన్నుకోబడిన సొసైటీ సభ్యులకు అధికారుల ఆమోదముద్ర లభించిన వెంటనే ప్రభుత్వం నుంచి భూమి స్వాధీనంతో పాటు అవసరమైన డబ్బు జమ ప్రక్రియను అతిత్వరలోనే చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ సర్వసభ్య సమావేశానికి సొసైటీ డైరెక్టర్లు ఏనుగు వెంకటేశ్వరరావు, సయ్యద్ ఖదీర్, బొల్లం శ్రీనివాస్, మైసా పాపారావు, వెన్నబోయిన సాంబశివరావు, ఆలస్యం అప్పారావు, పీవీ సత్యనారాయణ, బత్తుల వాసు, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

# దేవాలయ హుండీలు, రెండు బైకులు అపహరించిన వ్యక్తికి రిమాండ్

రఘునాథపాలెం, నవంబర్ 18, ప్రభాతవార్త: పాపటపల్లి, చిమ్మపూడి దేవాలయాల్లో హుండీలు, రెండు బైకులు అపహరించిన వ్యక్తిని పట్టుకుని రిమాండ్ కు తరలించినట్లు రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ ఎండి ఉస్మాన్ షరీఫ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తమ పోలీసులు శ్రీ ఎన్ శ్రీనివాస రాజు తన సిబ్బందితో కలిసి రఘునాథపాలెం మండలం కోయచిలక గ్రామ ఎక్స్ రోడ్డు వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా ఒక వ్యక్తి తన మోటార్ సైకిల్ పై వస్తూ వారిని చూసి పారిపోవడానికి ప్రయత్నించగా, అతనిని కొంత దూరంలో వెంబడించి పట్టుకున్నారని, తానవివరాలు తెలపమని అడుగగా, తన పేరు గోగుల నాగరాజు అలియాస్ నాగేశ్వరావు తండ్రి సహదేవ 25 సంవత్సరాలు ముదిరాజ్ డ్రైవర్ పాపట పల్లి గ్రామము రఘునాథపాలెం మండలము అని తెలియపరిచి తాను పాపట పల్లి గ్రామం లోని దేవాలయం నందు గల హుండీ మరియు చిమ్మపూడి గ్రామం నందు గల ఒక దేవాలయం నందు చోరీకి ప్రయత్నించి తిరిగి వెళుతున్న క్రమంలో అదే గ్రామం నందు ఒక ఇంటి ముందు నిలబెట్టి ఉంచిన మోటార్ సైకిల్ ను చోరీకి పాల్పడినానని అదేవిధంగా ముచ్చర్ల గ్రామం కామేపల్లి మండలంలో ఒక మోటార్ సైకిల్ దొంగతనానికి పాల్పడినానని నేరాన్ని ఒప్పుకున్నందున అతనిని ఆధీనంలోకి తీసుకొని అతని వద్ద నుండి రెండు మోటార్ సైకిల్ లను స్వాధీన పరుచుకుని రిమాండ్ నిమిత్తం గౌరవ మూడవ అదనపు ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఖమ్మం వారి ముందు హాజరు పరిచి ఖమ్మం జైలుకు పంపించినట్లు సిఐ ఉస్మాన్ షరీఫ్ తెలిపారు.

# హార్వెస్ట్ విద్యార్థుల వనవిహారం

ఖమ్మం విద్యా విభాగం, నవంబర్ 18, ప్రభాతవార్త



హార్వెస్ట్ పాఠశాల ప్రైమరీ విద్యార్థినీ, విద్యార్థులను నగర సమీపంలో ఎంతో సువిశాలమైన కొదుమూరు మామిడితోటకు తీసుకువెళ్లడం జరిగింది. సుమారు 800 మంది విద్యార్థినీ, విద్యార్థులు ఈ వన విహారయాత్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. వివిధ రకాల ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు మ్యాజిక్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా హార్వెస్ట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్ ప్రిన్సిపల్ ఆర్.పార్వతీరెడ్డి మాట్లాడుతూ.. పాఠశాల బయట ప్రకృతి ఒడిలో స్వేచ్ఛగా ఆడుకునే విధంగా చక్కటి ఏర్పాట్లు చేసి వారిని కొదుమూరు మామిడితోటకు తీసుకు వెళ్ళామని, ఉదయం నుండి సాయంత్రం వరకు అక్కడ వారికి వివిధ రకాలైనటువంటి ఆటపాటలతో కూడిన అంశాలకు నేర్పిస్తూ, పాఠశాల అంటే భయాన్ని పోగొట్టి స్నేహభావాన్ని పెంపొందిస్తున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల మధ్య స్నేహపూరిత వాతావరణాన్ని కల్పించాలని ఉద్దేశంతో ప్రతి సంవత్సరంలాగానే ఈ విద్యా సంవత్సరంలో కూడా ఈ వనవిహార కార్యక్రమాన్ని ఇక్కడ ఏర్పాటు చేయడం జరిగిందనారు. ఈ వనవిహార కార్యక్రమంలో ప్రైమరీ హెచ్.ఎం. మానస , ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, పి.ఇ.టీ లు పాల్గొన్నారు.

# వాకిలి ఊడుస్తుండగా చైను దొంగతనం

క్రైమ్ ఖమ్మం నవంబర్ 18 ప్రభాతవార్త

ఇంటిముందు వాకిలి ఊడుస్తుండగా గుర్తు తెలియని వ్యక్తి ఓ మహిళ మెడలో ఉన్న బంగారపు చైను తెంచుకొని పరారయ్యాడు. సంఘటనపై పోలీస్ స్టేషన్లో బాధితురాలు ఫిర్యాదు చేసింది. ఖానపురం హవేలీ పోలీస్ స్టేషన్ పరిధిలోని బల్లేపల్లి లో నివాసం ఉంటున్న వడ్డెబోయిన మల్లమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్లూరు, ఖమ్మం రూరల్

# సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ప్రజావాణిలో వినతులను స్వీకరించిన జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు**

**ఖమ్మం, నవంబర్ 18, ప్రభాతవార్త**

ప్రజావాణిలో తమ సమస్యలు తెలుపుతూ ప్రజలు సమర్పించిన దరఖాస్తుల పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి, శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ లతో కలిసి ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత నిచ్చి సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని అన్నారు. బోనకల్ మండలం మోటమర్రి గ్రామానికి చెందిన మరీదు వెంకన్న తమది చాలా నిరుపేద కుటుంబమని, తన పాప చదువుకు ఆర్థిక భారం అవ్వకుండా మహాత్మ జ్యోతి బా పూలే రెసిడెన్షియల్ స్కూల్ నందు ఆరవ తరగతిలో సీట్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్.సి.ఓ., బీసీ సంక్షేమ అధికారికి రాస్తు పరిశీలించి చర్యలు తీసుకోవాలని అన్నారు. నేలకొండపల్లి మండలం చెరువుమాధారం గ్రామానికి చెందిన ఎస్.కే. పాషా తాను ఎం.ఎల్.టి, డిప్లొమా ఇన్ మల్టీ



పర్పస్ హెల్త్ అసిస్టెంట్ చదువుకున్నానని, ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నందున తనకు ఏదో ఒక ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారికి రాస్తూ పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. రఘునాధపాలెం మండలం పువ్వాడ ఉదయ నగర్ కాలనీకి చెందిన యర్రం ఉమాదేవి తన భర్త కృష్ణకు రెండు కిడ్నీలు క్షీణించి మరణించారని, తనకు వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని



కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, డిఆర్డీవో ఎస్. సన్యాసయ్య, కలెక్టరేట్ ఏవో అరుణ, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పూర్తి చేయాలి

**అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్**

**ఖమ్మం కార్పొరేషన్ నవంబర్ 18ప్రభాతవార్త**

మున్సి పల్ కార్యాలయంలో అసిస్టెంట్ కమిషనర్ సోమవారం మున్సి పల్ అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తులు స్వీకరించారు సారధి నగర్ లో నీ రోడ్ నెంబర్ 10 లో చెత్త చదరం వేసి ఆపరిశుభ్రంగా పిచ్చి మొక్కలు పెరిగి ఉన్నటువంటి ఖాళీ ప్రదేశాలను శుభ్రం



చేయించాలని ఆ ప్రదేశం వారు వచ్చి అర్జీ ఇవ్వగా అట్టి ప్రదేశాన్ని పరిశీలించి శుభ్రపరిచారా చర్యలు చేపట్టాలని సానిటరీ సూపర్వైజర్ గారిని బస్టాండ్ కమిషనర్ ని ఆదేశించడం జరిగింది రెవెన్యూ సంబంధించిన కంప్లైంట్ 2 రాగా అవి అక్కడే పరిష్కారం అయ్యేలా ఆ కంప్లైంట్స్ ఉండగా రెండు తక్షణమే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని ఆరో గారికి చెప్పగా అక్కడ వాటికి పరిష్కారం చూపడం జరిగింది . టౌన్ ప్లానింగ్ కంప్లైంట్స్ రాగా వాటిని ఫీల్డ్ విజిట్ చేసి పరిష్కారం చూడాలని ఏసిపి గారికి చెప్పడం జరిగింది

# బలవంతంగా భూముల స్వాధీనం తగదు

**వీర నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్రబాయి**

**ఖమ్మం, నవంబర్ 18, ప్రభాతవార్త**

ఇటీవల రాష్ట్రంలో సంచలం కలిగించిన లగచర్ల ఉదంతంలో రైతులను అరెస్టు చేయడం, గ్రామంలో భయాందోళన వాతావరణాన్ని సృష్టించడం ఏ మాత్రం క్షంతవ్యం కాదని, బలవంతంగా ఫార్మా పరిశ్రమలకు రైతుల భూములను స్వాధినం చేసుకోవడం తగదని వీర నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్రబాయి అన్నారు. సోమవారం సంఘం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ.. రైతుల అరెస్టుల ఘటనపై న్యాయ విచారణ జరిపించడంతో పాటు న్యాయ సహాయం, రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు జ్యోతి, కార్యదర్శి చందు, సహాయ కార్యదర్శి విజయ, కార్యవర్గ సభ్యులు ప్రమీల, ఝాన్సీ, లలిత పాల్గొన్నారు.

# రెజొనెన్స్ శ్రీనగర్ విద్యార్థుల పిక్నిక్







**ఖమ్మం విద్యా విభాగం నవంబర్ 18, ప్రభాత వార్త:**

స్థానిక శ్రీనగర్ కాలనీలోని రెజొనెన్స్ స్కూల్ విద్యార్థుల విహారయాత్ర కార్తీకమాస వన సమారాధనను పాఠశాల డైరెక్టర్లు కొండా శ్రీధర్రావు, కొండా కృష్ణవేణి విద్యార్థుల కేరింతల నడుమ భక్తి ప్రపత్తులతో నిర్వహించారు. ఈ కార్యక్రమములో స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్రావు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను, మానసికోల్లాసాన్ని పెంపొందించే ఉద్దేశ్యంతో చెరుకూరి గార్డెన్స్లో విహారయాత్రను నిర్వహించామని, కార్తీక మాసంలో ఇలాంటివి ఏర్పాటు చేయడం ఎంతో సంతోషాన్ని ఇస్తుందని, విద్యార్థులను తరగతి గదులకే పరిమితం చేయకుండా శారీరక, మానసిక ఉల్లాసం కోసం, కలసి మెలసి ఉండటం, ప్రకృతిని ఆరాధించటం వంటి విషయాలపై అవగాహన కల్పిస్తూ ప్రత్యక్ష అనుభూతి కోసం రెజొనెన్స్ స్కూల్ వినూత్న కార్య క్రమాలను నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కొండా కృష్ణవేణి చిన్నారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఉపాధ్యాయులు చిన్నారులకు వివిధ రకాల క్రీడలను నిర్వహించారు. స్వేచ్ఛా ప్రపంచంలోకి అడుగుపెట్టిన పిల్లలు ఉత్సాహంతో కేరింతలు కొట్టారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ


**ఖమ్మం కార్పొరేషన్, నవంబర్ 18, ప్రభాతవార్త**

కుటుంబ పోషణ భారమైన ఈ రోజుల్లో శస్త్ర చికిత్స చేయించుకోని ఆర్థికంగా వెనకబడిన బీద ప్రజలు ఏమి దిక్కుతోచని సమయంలో శస్త్ర చికిత్సకు అప్పుల భారమై తిని తినక డబ్బులు పెట్టి శస్త్ర చికిత్స చేయించుకొని నిరుపేదలైన వాళ్లకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు గౌరవనీయులు శ్రీ తుమ్మల నాగేశ్వరావు గారి సిఫారసు మేరకు మంజూరైన లబ్ధిదారులు డోర్నాల రామారావు 17,500, కొదుమూరి లక్ష్మి 40,000, ఎస్.కె ఆఫ్రిన్ 41,000, మొగిలిచర్ల ఉషశ్రీ 21,000, వెరసి 119,500 రూపాయలు విలువ గల చెక్కులను రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వడ్డెబోయిన నరసింహారావు 25 డివిజన్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారని తెలియజేస్తున్నాము. ఈ సందర్భంగా వడ్డెబోయిన మాట్లాడుతూ లబ్ధిదారులు డబ్బులను వృధా చేయకుండా పొదుపుగా వాడుకొని హాస్పిటల్ మరియు మందులకు వాడుకోని ఆరోగ్యంగా ఉండాలని కోరినారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు దాసరి పూర్ణ, నాగశెట్టి రాధాకృష్ణ, ఎస్సీ సెల్ నగర నాయకులు యం నాగభూషణం, మైనార్టీ నాయకులు ఎస్కే ఖాజా, కందికొండ శ్రీను, గోజే వీరన్న, మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# 218 సర్వే నెంబర్లు ఇచ్చిన ఇళ్ల పట్టాలకు స్థలాలు ఇవ్వాలి

**సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ వినతి**

**రఘునాధపాలెం, నవంబర్ 18, ప్రభాతవార్త**



ఖమ్మం నగరంలోని పేదలకు 2009లో ఖమ్మం అర్బన్ మండలం రఘునాథపాలెం గ్రామ రెవిన్యూలో 218 సర్వే నెంబర్లు భూమిలో వేలాదిమంది పేదలకు ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ కార్యక్రమం నాటి ముఖ్యమంత్రి కలెక్టర్ చేతులు మీదగా ఇళ్ల పట్టాలు అందజేసి స్థలాలు స్థలాలు చూపించనీ బాధితులను తక్షణమే భూమిని అందించాలని డిమాండ్ చేస్తూ సిపిఐఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో బాధితులతో కలిసి రఘునాథపాలెం మండల తాసిల్దార్ కు బుధవారం నాడు వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆవుల అశోక్ మాట్లాడుతూ మూడు దఫాలుగా సర్వే నిర్వహించి వడపోసి వడపోసి అసలైన పేదలకు 2009లో700 మందికి ఇళ్ల పట్టాలు ఇచ్చి ఇప్పటిదాకా వారికి చూపకుండా ఇబ్బందులకు గురి అన్నారు. బాధితులు అధికారుల చుట్టూ తిరిగితే కోర్టు కేసుల పేరిట ఇప్పటిదాకా వారికి ఇళ్ల స్థలాలు చూపించకపోవడం తీవ్రమైన అన్యాయమని ఆయన అన్నారు పేదల పేరిట పట్టాలు కలిగి ఉండటం కారణంగా తదితర ప్రభుత్వ పథకాలు వర్తింప కావడం లేదని దీనివల్ల వారు రెండు రకాలుగా నష్టపోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు 218సర్వేలో భూమిలో పట్టాలుఇచ్చిన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని 218 సర్వేనెంబర్ భూమిలోనే లోనే హైవే తెలుస్తున్న నేపథ్యంలో పేదలకు మరోచోట ఇళ్ల స్థలాలనివ్వాలి లేదా నష్టపరిహారమైన చెల్లించాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి కే లక్ష్మణ్ బాధితులు నాగమణి వీరమ్మ రూప నాగమణి సరస్వతి రామ తులసి పార్వతి రామారావు పుల్లమ్మ తదితరులు పాల్గొన్నారు




# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్
- మండలంలోని తిర్లాపురం గ్రామంలో పండ్లమొక్కలు పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్18 :*

పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అని మణుగూరు ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్ అన్నారు. ఆయన సోమవారం మణుగూరు మండలం తిర్లాపురం గ్రామంలో సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించిన పండ్లమొక్కల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రతిగ్రామానికి సింగరేణి యాజమాన్యం పండ్లు, పూల మొక్కలను పంపిణీ చేస్తుందన్నారు. ప్రతి సంవత్సరం ఖర్చుకు వెనుకాడకుండా కార్యక్రమాన్ని కొనసాగిస్తుందన్నారు. మొక్కలు నాటడంతో పాటు వాటిని సంరక్షించాలని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, మణుగూరు ఓసీ పీవో శ్రీనివాసచారి, డీజీఎం (పర్స నల్) ఎస్.రమేష్, మణుగూరు ఓసీ మేనేజర్ రాజేశ్వరరావు, పర్యావరణ అధికారి జె.శ్రీనివాస్, సేఫ్టీ ఆఫీసర్ భాస్కర్‌రావు, సతీష్, సేవాసమితి సభ్యులు ఎస్టీ.నాసర్‌పాష, గ్రామస్తులు పాయం కామరాజు, లక్ష్మయ్య, మడి నర్సింహారావు, స్వరూప తదితరులు పాల్గొన్నారు.



## పర్యాటక అభివృద్ధికి ప్రదేశాల పరిశీలన

- మణుగూరు మండలంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్18 :*



మణుగూరు మండలంలో సోమవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా పర్యాటక అభివృద్ధి కోసం పలు ప్రదేశాలను పరిశీలించారు. తొలుత మణుగూరు మండలంలోని చినరావిగూడెం గోదావరి తీర ప్రాంతాన్ని పరిశీలించి వర్షశాల, చినరావిగూడెం వరకు గోదావరిపై భక్తులు, ప్రజల రాకపోకల కోసం బోట్లు ఏర్పాటు తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం మండలంలోని రేగులగండి చెరువును సందర్శించి పర్యాటక అభివృద్ధి కోసం పరిశీలించారు. ప్రత్యేకంగా చెరువులో బోట్లు ఏర్పాటుచేసి టూరిజం అభివృద్ధి కోసం అవసరమైన ఏర్పాట్లు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మణుగూరు తహశీల్దార్ వి.రాఘవరెడ్డి, ఎంపీడీవో టి.శ్రీనివాసరావు, ఎంపీవో పి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి అధికారులతో సమావేశం


*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్18 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా అధికారులతో సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కోఆర్డినేషన్ సమావేశాన్ని నిర్వహించారు. మండలంలో సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో చేపడుతున్న పలు సామాజిక సేవాకార్యక్రమాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, డీజీఎం(పర్స నల్) ఎస్.రమేష్, మణుగూరు ఓసీ పీవో శ్రీనివాసచారి, పర్యావరణ అధికారి జె.శ్రీనివాస్, ఎస్టేట్స్ అధికారి బాబుల్‌రాజ్, ఎంపీవో వెంకటేశ్వరరావు, పీఆర్ ఏఈ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 23న సీపీఎం మండల మహాసభ

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్18 :*



ఈ నెల 23న సీపీఎం మణుగూరు మండల మహాసభలను నిర్వహించనున్నట్లు ఆపార్టీ మండల కార్యదర్శి కొడిశాల రాములు తెలిపారు. ఆయన సోమవారం సమితిసింగారం గ్రామపంచాయతీలో పర్యటించి అనంతరం విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌ప్రభుత్వం, కేంద్రంలో బీజేపీ ప్రభుత్వాలు ప్రజలను మోసం చేస్తున్నాయని, ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా సీపీఎం పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. ఈ నెల 23న మణుగూరు మండల కేంద్రంలో నిర్వహించనున్న సీపీఎం మండల మహాసభలకు పెద్దసంఖ్యలో కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ మహాసభకు సీపీఎం రాష్ట్ర నాయకులు పి.సోమయ్య, జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్యలు హాజరవుతారని తెలిపారు. ఈకార్యక్రమంలో సత్రపల్లి సాంబశివరావు, బొల్లం రాజు, తోట పద్మ, గౌరి, నిర్మల, హేమంతరావు, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## మైన్స్ వద్ద టెంపుల్స్‌లో పనిచేస్తున్న పూజారులకు హైపవర్ వేతనాలు ఇవ్వాలి

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్18 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలోని గనులు, డిపార్టుమెంట్ల వద్ద ఉన్న దేవాలయాల్లో పనిచేస్తున్న పూజారులకు హైపవర్ కమిటీ వేతనంతో పాటు కుటుంబసభ్యులకు వైద్యసౌకర్యం కల్పించాలని ఏరియా సింగరేణి కోల్‌మైన్స్ కాంట్రాక్ట్స్ అండ్ ఔట్‌సోర్సింగ్ లేబర్ యూనియన్(ఐఎన్‌టీయూసీ) ప్రెసిడెంట్ వెలగపల్లి జాన్ అన్నారు. ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా మైన్స్, డిపార్టుమెంట్ల వద్ద ఉన్న టెంపుల్స్‌లో పూజారులు పనిచేస్తున్నారని అయినప్పటికీ వారికి సరైన వేతనాలు అందడంలేదన్నారు. సింగరేణి సంస్థ యాజమాన్యం పూజారులకు తగు న్యాయం చేయాలన్నారు.

## మణుగూరు ఏరియాలో చెట్ల సర్వే

*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్18 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా మణుగూరు ఓసీ విస్తరణలో భాగంగా సోమవారం ఫారెస్ట్‌శాఖ ఆధ్వర్యంలో అధికారులు చెట్ల సర్వే నిర్వహించారు. మణుగూరు ఓసీ విస్తరణ కోసం సింగరేణి సంస్థ యాజమాన్యం సుమారు 54హెక్టార్ల భూమిని తీసుకుంటుందని, అందులో భాగంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఫారెస్ట్ అధికారుల ఆధ్వర్యంలో చెట్ల సర్వే నిర్వహించారు. ప్రతిచెట్టు యొక్క కొలతలు తీసుకొని వాటి వివరాలను అధికారులు నమోదుచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌డీవో సయ్యద్ మక్సూద్ మోహిద్దీన్, ఫారెస్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హత్యాయత్నం కేసులో నిందితుడి అరెస్ట్

*అశ్వాపురం, నవంబర్ 18, ప్రభాతవార్త.*

మండల పరిధిలోని సీతారామపురం పంచాయతీలో రెండు రోజుల క్రితం సప్కా వీరన్న, సప్కా రవి పై హత్యాయత్నం చేసిన ఘటనలో నిందితుడు సప్కా పవన్ ను అశ్వాపురం పోలీసులు అరెస్ట్ చేశారు. సోమవారం పవన్ అశ్వాపురంలో సంచరిస్తుండగా పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని ఒప్పుకోవడంతో ఆతని వద్ద నుంచి నేరానికి ఉపయోగించిన కత్తిని స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని రిమాండ్ నిమిత్తం మణుగూరు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచినట్లు సీఐ జి అశోక్ రెడ్డి తెలిపారు.

## పత్తి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

*అశ్వాపురం, నవంబర్ 18, ప్రభాతవార్త.*



పత్తి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి, సీసీఐలో జరుగుతున్న పత్తి రైతుల దోపిడీని అరికట్టాలని కోరుతూ సోమవారం తెలంగాణ జన సమితి పార్టీ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అగ్రికల్చర్ ఆఫీసర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టీజేఎస్ జిల్లా అధ్యక్షుడు బరగడ దేవదానం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగానికి గిట్టుబాటు ధరలు కల్పించాలని సదుద్దేశంతో సీసీఐని ఏర్పాటు చేయటం జరిగిందని, కానీ సిసిఐలో పత్తి వ్యాపారస్తులు రైతుల దగ్గర తక్కువ రేటుకు కొనుగోలు చేసి అదే సిసిఐలో మద్దతు ధర పొందుతున్న వ్యాపారస్తుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. సిసిఐ లో రైతులు మాత్రమే అమ్ముకునే విధంగా సిసిఐలో నిబంధన పెట్టాలని కోరారు. వ్యాపారస్తులు సీసీఐకి కమిషన్లు ము ట్ట చెబుతూ రైతుల నడ్డి విరుస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి జిల్లా కార్యదర్శి పగడాల కరుణాకర్ రెడ్డి జిల్లా నాయకులు నాగేశ్వరరావు, మద్ది మధుసూదన్ రెడ్డి, ఇమామ్ సాయి, ఇబ్రహీం ప్రజాపంద నాయకులు నిమ్మల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు సెంటర్లను సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ జితేశ్ వి పాటిల్**

*ప్రభాతవార్త పినపాక, నవంబర్ 18*



ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్విని యోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచిం చారు. సోమవారం మండ లంలో పర్యటించిన జిల్లా కలెక్టర్ వానాకాలం రైతులు పండించిన ధాన్యం సేకరణ చేయుచున్న ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.మండల పరిధిలోని ఉప్పాక,పినపాక గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన ఆయన రైతులు తీసుకొచ్చిన ధాన్యం పరిశీలించి తేమశాతం ఎంత ఉన్నది స్వయంగా మిషన్ లో వేసి చూశారు.కొనుగోలు కేంద్రాల వద్దకు ధాన్యాన్ని తీసుకునే వచ్చే సందర్భంలో రైతులకు గన్నీ బ్యాగుల కొరత లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ జితేశ్వి పాటిల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి ఒక్క రైతు ఒక ఎకరంలోనైనా మునగ సాగు చేయాలన్నారు. పోడు భూముల్లో మునగ సాగు చేసే రైతులకు బోర్ల పర్మిషన్ల కోసం ఫారెస్ట్ ఆఫీసర్లతో మాట్లాడుతానన్నారు. జిల్లా సహకార అధికారి కుర్షీద్ అహ్మద్, డి.సి.యం.స్. మేనేజర్,సిబ్బంది, ఎడిఎ తాతారావు , మండల పరిషత్ అభివృద్ధి అధికారి రామకృష్ణ, తహసిల్దార్ నరేష్,వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, మండల పంచాయితీ అధికారి వెంకటేశ్వరరావు, ఎ.పి.యం.ఐ.కె.పి జ్యోతి, ఎపీవో, ఇజియస్ వీరభద్ర స్వామి,సెక్రటరీలు, స్థానిక అధికారులు, రైతులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య కార్తీక వనభోజనాలు విజయవంతం

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ఆర్యవైశ్య మహాసభ, వాసవిక్లబ్ సంయుక్తంగా నిర్వహించిన కార్తీక వనభోజన మహోత్సవంను విజయవంతం చేసినందుకు ఆర్యవైశ్య కుటుంబు సభ్యులకు ఆర్యవైశ్య మహాసభ ఇల్లెందు పట్టణ, మండల అధ్యక్షులు ఆర్వపల్లి రాధాకృష్ణ, ప్రొద్దుటూరి నాగేశ్వర్‌రావు, వాసవిక్లబ్ అధ్యక్షుడు పుల్లూరి సతీశ్ ధన్యవాదాలు తెలియజేశారు. సోమవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఆర్యవైశ్య కుటుంబాలు కార్తీక సమారాధన కార్యక్రమంలో పాల్గొని సంతోషంగా గడపాలనే



ఉద్దేశ్యంతో 15రోజుల ముందు నుంచి ప్రణాళికతో కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. వనభోజనాలకు 900కు పైగా ఆర్యవైశ్యులు హాజరై ఎంతో సరదాగా ఆటపాటలతో గడిపారని అన్నారు. ఈ ఆర్యవైశ్య కార్తీక వనభోజనాల విజయవంతం అయ్యేందుకు నిర్వహణ కమిటీ అధ్యక్షుడు కందే రమేశ్, ప్రధాన కార్యదర్శి తాటిపల్లి సుబ్బారావు, కోశాధికారిగా యోలుగూరి మధుబాబు ఎంతగానో కృషి చేశారని సహకరించిన ఆర్యవైశ్య కుటుంబ సభ్యులందరికీ ఆర్యవైశ్య మహాసభ పట్టణ, మండల, వాసవిక్లబ్ బాధ్యులు ధన్యవాదాలను తెలియజేశారు. భవిష్యత్తులో సైతం ఆర్యవైశ్య మహాసభ, వాసవి క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టబోయే కార్యక్రమాలన్నింటినీ కలిసికట్టుగా విజయవంతం చేద్దామని అన్నారు.

# ప్రయివేటు వైద్యశాలల్లో ఫీజుల దోపిడిపై ఉద్యమం

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త: రాష్ట్రంలో ప్రయివేట్, కార్పోరేట్ వైద్యశాలల్లో ఫీజుల దోపిడి రోజురోజుకు పెరిగిపోతుందని ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి వాంకుడోత్ అజయ్, ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి చంద్ర అరుణ అన్నారు. సోమవారం పీవైఎల్, పీవోడబ్ల్యూ సంఘంగా ఆధ్వర్యంలో చండ కృష్ణమూర్తి మెమోరియల్ ట్రస్ట్ భవనంలో పోస్టర్స్ ను ఆవిష్కరించారు. ప్రయివేట్, కార్పోరేట్ వైద్యం పేరుతో పేద, మధ్యతరగతి ప్రజలను దోచుకుంటున్నారని ఫలితంగా వారి ఆర్థిక పరిస్థితి ఇంకా దిగజారిపోతుందని ఐనా



ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వ వైద్యశాలల్లో సరైన వైద్యం అందకపోవడం వల్లే ప్రజలు ప్రయివేటు వైద్యశాలలను ఆశ్రయిస్తున్నారని ఇదే అదునుగా భావించి పేద ప్రజల నుంచి ప్రయివేటు వైద్యశాలలు జలగల్లా పీల్చుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పరీక్షలు, మందుల పేరుతో రూ.లక్షల్లో డబ్బులు లాగుతున్నారని దీనిని ప్రభుత్వం వెంటనే అదుపు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైద్యశాలల్లో అత్యవసర సేవలను, మెరుగైన వైద్యాన్ని అందుబాటులోకి తీసుకొచ్చి ప్రభుత్వ వైద్యంపై ప్రజకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎన్‌వి రాకేశ్, సావిత్రి, ధరావత్ దేవా, కెచ్చల కల్పన, కొర్సా రామకృష్ణ, యనగంటి గణేష్, పూనెం మంగయ్య, కోటి, సరోజన, ముత్తక్క, దుర్గక్క, సరిత, భల్లక్మి పాల్గొన్నారు.

# దుర్భరపరిస్థితి ఎదుర్కొంటున్న ఆదివాసీలను ఆదుకోండి

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: ఏజెన్సీ ప్రాంతంలో అనాధిగా ఆదివాసీలు ఎదుర్కొంటున్న దుర్భరపరిస్థితుల నుంచి విముక్తులను చేయాలని ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా చొరవచూపాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను ఆదివాసీ జేఏసీ జిల్లా నాయకులు పెండకట్ల యాకయ్య కోరారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్‌లో గవర్నర్‌ను కలిసి ఆదివాసీలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీలకు విద్య, వైద్యం అందని ద్రాక్షలా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసీల పిల్లలకు చదువులకు నోచుకోకపోవడంతో నిరక్షరాస్యతో నేటికీ వెనకబాటుతనానికి గురవుతున్నారని



అన్నారు. వైద్యం అందక ఎంతో మంది మృత్యువాత పడుతున్నారని నేటికీ ఏజెన్సీ ప్రాంతాలకు అంబులెన్స్ సౌకర్యం లేక గర్భిణీలను చేతులపై, చప్టాలపై తీసుకొని వెళ్ళాల్సిన దయనీయమైన దుస్థితి నెలకొందని ఈ తరుణంలో మార్గమధ్యంలోనే ప్రసవనాలైన సంఘటనలు ఎన్నో ఉన్నాయని అన్నారు. అనేక గ్రామాలకు సరైన రోడ్డు, బ్రిడ్జిలు లేక వర్షాకాలంలో రాకపోకలు నిలిచిపోయి ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. 2005కు పూర్వం పోడుభూములను సైతం సాగుచేసుకోనివ్వకుండా ఫారెస్టు అధికారులు ఆదివాసీలపై ఉక్కుపాదం మోపుతున్నారని పేర్కొన్నారు. ఆదివాసీలందరికీ 5ఎకరాల భూమిని కేటాయించాలని విద్య, వైద్యంను అందుబాటులోకి తీసుకురావాలని, ఖమ్మంజిల్లా నైసర్గిక స్వరూపాన్ని బట్టి ఆదివాసీల ప్రాంతం ఎక్కువగా ఉన్నందున ట్రైబల్ మ్యూజియం, కొమరం భీం విగ్రహం, ఆదివాసీల చరిత్రకు సబంధించి విద్యార్థులకు అందుబాటులో అన్ని సదుపాయాలతో గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.

## ఐఎన్‌టీయూసీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శిగా గోచికొండ

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: ఐఎన్‌టీయూసీ కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఇల్లెందుకు చెందిన గోచికొండ సత్యనారాయణను నియమిస్తూ యూనియన్ అధ్యక్షుడు జి.సంజీవరెడ్డి, సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఉత్తర్వులను జారీ చేశారు. ఈ మేరకు సోమవారం గోచికొండ సత్యనారాయణ మాట్లాడుతూ ఐఎన్‌టీయూసీ సింగరేణి



వ్యాప్తంగా 11 ఏరియాలలో 135 మందితో సెంట్రల్ కమిటీని ప్రకటించినట్లు తెలిపారు. ఇల్లెందు ఏరియా నుంచి తనను ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు ఐన్‌టీయూసీ పెద్దలకు కృతజ్ఞతలను తెలియజేశారు. తనపై నమ్మకంతో పదవిని ఇచ్చినందున వారి నమ్మకాన్ని ఒమ్ముచేయకుండా యూనియన్ బలోపేతంతో పాటు కార్మికుల సమస్యలపై అహర్నిశలు కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా సెంట్రల్ కమిటీ సభ్యులందరికీ అభినందనలు తెలిపారు.

## హామీలను అమలు చేయాలి

మరిపెడ,నవంబర్18,ప్రభాతవార్త: గత ఎన్నికల్లో ప్రభుత్వ ఉద్యోగులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు మురళీకృష్ణ అన్నారు. సోమవారం నిర్వహించిన 11వ మహాసభలో వారు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైయ్యారన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఐదు డిఏలు ఇవ్వాల్సి ఉండగా కేవలం ఒక డిఏ అమలు చేయడం బాధాకరం అన్నారు. యుటిఎఫ్ అనేది ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడమే కాకుండా వారి కుటుంబాలను సైతం కష్టకాలంలో ఆదుకుంటుందని ఆర్థికంగా తోడ్పాటు అందించడం యుటిఎఫ్ సామాజిక బాధ్యతకు నిదర్శనం అన్నారు. బదిలీలు, పదోన్నతుల కేసం చేసిన పోరాటాలు సత్ఫలితాలు ఇచ్చాయన్నారు. జీవో 25ను వెంటనే రద్దు చేయలని లేనియెడల పోరాటాలు నిర్వహిస్తామన్నారు. అదేవిధంగా రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఖమ్మం-నల్గొండ-వరంగల్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో నిలిచిన అలుగుబెల్లి నర్సిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో యాకుబ్, వెంకటేశ్వర్లు, జనార్ధనాచారి పాల్గొన్నారు.




**ఇల్లెందు, గుండాల, టేకులపల్లి**

## పోడుభూముల్లో విద్యుత్ సరఫరా కోసం ఐటీడీఏ పీవోకు వినతి



టేకులపల్లి, ప్రభాతవార్త: టేకులపల్లి మండలంలోని బిల్లుడుతండా, చింతోనిచెలక గ్రామాల్లోని పోడుభూములకు విద్యుత్ సరఫరా ఇవ్వాలని సోమవారం బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు లక్కినేని సురేందర్‌రావు ఐటీడీఏ పీవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు లక్కినేని సురేందర్‌రావు మాట్లాడుతూ... టేకులపల్లి మండలంలోని పోడు భూముల్లో విద్యుత్ సరఫరా ఇవ్వాలని, రైతులకు నీటి సరఫరా లేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మండలంలోని పోడు భూముల్లో గతంలో ఇచ్చిన అప్లికేషన్లను పరిశీలించాలని ఐటీడీఏ పీవోను కోరారు. మండలంలోని పోడు భూముల పట్టా సమస్యలను పరిష్కారించాలని కోరారు.

## సీపీఎం మండల కన్వీనర్‌గా ఈసం

టేకులపల్లి, ప్రభాతవార్త: టేకులపల్లి మండల సీపీఎం కన్వీనర్‌గా ఈసం నరసింహారావును ఎక్రగ్రీవంగా ఎన్నుకున్నట్లు సోమవారం సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా రేపాకుల శ్రీనివాస్ మాట్లాడుతూ... టేకులపల్లి మండల కేంద్రంలో జరిగిన సీపీఎం 7వ



మహసభలో బోడు కొత్తగూడెం కమిటీ సభ్యులుగా కడుదుల వీరన్న, టేకులపల్లి పూనెం స్వామి, ,చంద్రశేఖర్, కోయగూడెం, కుంజా రమేశ్ అందుగులగూడెంం దనసరి వీరస్వామి కుంటల్ల, దొడ్డ సావిత్రి, సంపత్, లచ్చగూడెం, పాయం వెంకన్న సంపత్‌నగర్‌ను ఎనున్నకున్నారు. మండలంలోని సమస్యలు చర్చించి, సమస్యల సాధనకు కృషి చేయాలని కోరారు.

## పోడుభూముల సమస్యలపై కలెక్టర్‌కు వినతి



ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త: గిరిజనులు సాగుచేసుకుంటున్న పోడు భూముల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరుతూ ప్రముఖ న్యాయవాది సూర్నపాక సత్యనారాయణ ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. సోమవారం కలెక్టర్‌ను కలిసిన ఆయన ఏజెన్సీ ప్రాంతంలో పోడు భూములను సాగుచేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న ఆదివాసీలు, గిరిజనులు అటవీశాఖ అధికారుల తీరుతో అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పోడు భూములకు వెంటనే పరిష్కారం చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదూరి రవి, ఎట్టి హరికృష్ణ, వడ్ల శ్రీను, అప్పాల మురళి కృష్ణ పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ చిలకలగండి ముత్యాలమ్మ అమ్మవారి సన్నిధిలో
# వైభవోపేతంగా సహస్ర లింగార్చన సహిత కోటి దీపోత్సవం

### ఘనంగా మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం

అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త: మండల పరిధిలోని వినాయకపురం గ్రామ శివారులో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ చిలకలగండి ముత్యాలమ్మ అమ్మవారి సన్నిధిలో కార్తీక మాస పర్వదినాలు పురస్కరించుకొని సహస్ర లింగార్చన సహిత కోటి దీపోత్సవ కార్యక్రమాన్ని సోమవారం వైభవోపేతంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆలయంలో శ్రీ రాజరాజేశ్వరి సమేత త్రిగుణేశ్వర స్వామి వారికి మరియు శ్రీ చిలకలగండి ముత్యాలమ్మ అమ్మవారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాన్ని పురోహితుల మంత్రోక్షారణల మధ్య భక్తజన సందోహం మధ్య కన్నుల పండువగా నిర్వహిచారు. సాయంత్రం అమ్మవారి ఆలయ ప్రాంగణంలో సహస్ర లింగార్చన సహిత కోటి దీపోత్సవాన్ని సిద్ధాంతి మేదూరి సాంబశివ ప్రసాద్ శర్మ పర్యవేక్షణలో ఘనంగా జరిగింది. ప్రాంగణం మొత్తం శివలింగాకారంలో ఆకర్షణీయమైన రంగవల్లులతో దీపాలను ఏర్పాటు చేశారు. భక్తులు అనేక మంది పాల్గొని భక్తిప్రపత్తులతో పరమశివుని ఆరాధిస్తూ కోటి దీపోత్సవంలో పాల్గొన్నారు.







---




## అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

### పంచాయితీ కార్మికుల వేతనాలు చెల్లించాలి



దమ్మపేట రూరల్, నవంబర్ 18, ప్రభాతవార్త : మండలంలో ఉన్న 31 పంచాయితీలలో కార్మికులు వేతనాలు లేక అనేక ఇబ్బంధులను ఎదుర్కొంటున్నారని, వెంటనే పెండింగ్‌లో ఉన్న వేతనాలను తక్షణమే చెల్లించాలని సిపిఐ మండల కార్యదర్శి సుంకిపాక ధర్మ డిమాండ్ చేశారు. ఈ విషయమై సోమవారం స్థానిక మండల కేంద్రంలోఉన్న ఎంపిడివో కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి మండల కార్యదర్శి బెజవాడ రాము మాట్లాడుతూ గత ఆరు నెలలుగా పంచాయితీ కార్యాలయాలలో పనిచేస్తున్న కార్మికులకు సక్రమంగా జీతాలు అందక అనేక ఆర్థిక ఇబ్బంధులు ఎదుర్కొంటున్నారని అన్నారు. జీతాలు లేకపోవడంతో కుటుంబసభ్యులు అర్థాకలితో అలమటిస్తున్నారని ఆవేదన చెందారు. పెండింగ్‌లో ఉన్న జీతాలను చెల్లించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. కార్యక్రమంలో పంచాయితీ కార్మికుల యూనియన్ అధ్యక్షులు గొర్రెపాటి బసవయ్య, పెంకె ప్రభాకర్, సహదేవుడు, పద్దం భాస్కర్, కోరం బాబు, అన్నవరం, రాములు, పుల్లారావు, అన్నవరం, రంజిత్ తదితరులు ఉన్నారు.

### జీతాలు విడుదల చేయాలంటూ ఎంపిడిఓకు వినతి



దమ్మపేట, నవంబర్ 18 ప్రభాతవార్త: గ్రామ పంచాయతీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే విడుదల చేయాలని కోరుతూ గ్రామ పంచాయతీ యూనియన్ నాయకులు ఎంపిడిఓకు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి సంకుపాక ధర్మ, ఎఐటియుసి మండల కార్యదర్శి బెజవాడ రాములు మాట్లాడుతూ దమ్మపేట మండలంలోని 31 గ్రామ పంచాయతీల కార్మికులు చాలీ చాలని వేతనాలు అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు. ఒక్కో గ్రామ పంచాయతీలో మూడు నుండి ఐదు నెలల వేతనాలు పెండింగ్‌లో ఉండటంతో కుటుంబ పోషణ కష్టంగా మారుతుందన్నారు. వెంటనే ఈ విషయంపై ఎంపిడిఓ స్పందించి డిపిఓకు, కలెక్టర్‌ల దృష్టికి తీసుకువెళ్ళాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ యూనియన్ అధ్యక్షులు గొర్రెపాటి బసవయ్య, పెంకే ప్రభాకర్, సహదేవుడు, పద్దం భాస్కర్, కోరం బాబు, అన్నవరం రాములు, పుల్లారావు, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

### టిడిపి మొండివర్రె కూటమి అభ్యర్థిగా నాగచంద్రరావు

దమ్మపేట, నవంబర్ 18 ప్రభాతవార్త: మండల పరిధిలోని మొండివర్రె గ్రామ పంచాయతీ టిడిపి కూటమి అభ్యర్థిగా జక్కా నాగచంద్రరావు ఎంపిక కావడం జరిగింది. మొండివర్రె గ్రామ పంచాయతీలో జరిగిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్యక్రమంలో భాగంగా నాగచంద్రరావుని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ఎండి వలీపాషా, మొండివర్రె గ్రామ పంచాయతీ అధ్యక్షులు వెంపాటి చెన్నారావు, సొసైటీ ఉపాధ్యక్షులు కట్ట ఎర్రప్ప, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.



---

### నేడు భక్తాంజనేయ ఆలయంలో అన్నసమారాధన

అశ్వారావుపేట రూరల్, నవంబర్ 18 ప్రభాతవార్త: నేడు అనగా మంగళవారం మండల పరిధిలోని వెంకమ్మ చెరువు గట్టుపై వేంచేసి ఉన్న శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో కార్తీక మాస వన సమారాధన కార్యక్రమం నిర్వహించనున్నారు. శ్రీ భక్తాంజనేయ స్వామి సనిధిలో భక్తులచే ఏర్పాటు చేయబడుతున్న కార్తీక వన సమారాధనకు భక్తులెల్లరూ విచ్చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని ఆలయ కమిటి అధ్యక్షులు డికెఎం మహిపాల్, కమిటి సభ్యులు కోరారు.

### జోరందుకున్న గుట్కా మాఫియా..
### - ఫుల్ సపోర్టు ఇస్తున్న బాబాయ్...
### - యథేచ్ఛగా విక్రయిస్తున్నా నియంత్రణ కరువు





కొత్తగూడెం టౌన్, నవంబర్ 18 - ప్రభాతవార్త: ప్రాణాంతకమైన గుట్కా విక్రయాలు నిషేదిస్తూ సీఎం ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. దీంతో రాష్ట్రంలోని పలు ప్రదేశాల్లో దాడులు జరిపి అమ్మకాలు అడ్డుకున్నారు. కానీ కొత్తగూడెంలో మాత్రం యదేచ్చగా గుట్కా విక్రయాలు జోరందుకుంటున్నాయి. చాపకింద నీరులా గుట్కా వ్యాపారం జోరందుకుంటున్నా కానీ అధికారులు మాత్రం నియంత్రించడంలో విఫలమవుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. అయితే ఈ గుట్కా వ్యాపారానికి వెన్నుదన్నులా పట్టణానికి చెందిన బాబాయ్ అనే వ్యక్తి నిలుస్తున్నట్లు తెలుస్తోంది. అమ్మకాలపై నిషేదం లేకపోవడంతో స్టాక్ పెద్ద మొత్తంలో దిగుతున్న సంఘటనలు కుటుంబాలను ఆందోళనకు గురి చేస్తున్నాయి. అదే విధంగా చుట్టుపక్కల దొరక్క పోవడంతో ధర కూడా పెంచి అమ్ముతున్నట్లు తెలుస్తోంది. ట్రేడర్స్ షాపుల వారు ఎక్కువగా తీసుకొచ్చి బయట మార్కెట్‌లో గుట్కాలను అమ్ముతున్నారు. కొత్తగూడెంతో పాటు పాల్వంచ పట్టణాల్లో యదేచ్ఛగా గుట్కా అమ్మకాలు జోరందుకున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. బాబాయ్ అనే వ్యక్తి గుట్కా వ్యాపారాలకు ఏదైనా సమస్య వచ్చినా కూడా ఈ బాబాయే ఫుల్ సపోర్టుతో గుట్కా మాఫియాకి జోరందుకుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారులు నియంత్రించినా కానీ గుట్టుచప్పుడు కాకుండా గుట్కా వ్యాపారం జరుగుతోందని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ట్రేడర్స్ షాపులను తనిఖీ చేసి గుట్కా విక్రయాలు జరగకుండా నియంత్రించాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

### రోశిరెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే డా.తెల్లం

సారపాక, ప్రభాతవార్త : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు యడమకంటి రోసిరెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురవ్వడంతో భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు సోమవారం సారపాకలోని రోశిరెడ్డి నివాసంలో కలిసి రోశిరెడ్డిని పరామర్శించారు. రోశిరెడ్డి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వైద్యపరంగా పలు సూచనలు చేశారు. ఎమ్మెల్యే వెంట నాయకులు దొడ్డిపట్ల కోటేశ్వరావు, ఎమ్మెల్యే పిసి కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

### శివాలయంలో దీపోత్సవం



దమ్మపేట, నవంబర్ 18 ప్రభాతవార్త: మండల కేంద్రం దమ్మపేటలో వేంచేసి ఉన్న శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి దేవాలయంలో కార్తీక మాస సోమవారం పురస్కరించుకొని భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయంలో తెల్లవారుజామునుండే మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారికి పూజలు చేసి దీపాలు వెలిగించారు. సాయంత్రం స్వామివారి ఆలయ ప్రాంగణంలో శివలింగాకారంలో ఆకర్షణీయమైన ముగ్గులు వేసి వాటిచుట్టూ దీపాలు వెలిగించి పరమశివుని స్తుతించారు. అనేక మంది భక్తులు ఆలయానికి వచ్చేసి పూజలు చేయడం జరిగింది.

### అటవీ అధికారుల తీరుపై మాస్‌లైన్ ఖండన

అశ్వారావుపేట టౌన్, నవంబర్ 18 ప్రభాతవార్త:



మండల పరిధిలోని ఎర్రగుంటపల్లిలో పేద గిరిజనుల పట్ల అటవీశాఖ వ్యవహరించిన తీరును సిపిఐఎంఎల్ మాస్‌లైన్ నాయకులు తీవ్రంగా ఖండించారు. సోమవారం గుడిసెలు వేసుకున్న పేదలతో నిర్వహించిన సమావేశంలో మాస్‌లైన్ నాయకులు గోకినేపల్లి ప్రభాకర్, నూపా భాస్కర్‌లు మాట్లాడుతూ రెండేళ్ళుగా ఇళ్ళ స్థలాల కోసం ఎదురుచూస్తూ, అధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టూ తిరిగి తిరిగి దాదాపు 100 మంది గిరిజనులు పాకలు వేసుకున్నారని అన్నారు. వాటిని అటవీ అధికారులు దౌర్జన్యంగా పీకేశారని అంతే కాకుండా నలుగురు గుడిసె వాసులు, మూడు మోటర్ సైకిల్స్‌ను దమ్మపేట రేంజ్ కార్యాలయానికి తరలించారని దీనిని తాము ఖండిస్తున్నట్లు తెలిపారు. ఇల్లు లేని నిరుపేదలందరూ ఐక్యంగా ఉండి ఇంటి స్థలాలు సాధించుకోవాలని ఈ పోరాటానికి సిపిఐఎంఎల్ మాస్‌లైన్ సంపూర్ణ మద్దతు తెలుపుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వాసం బుచ్చిరాజు, కుంజా అర్జున, వంద ముత్యాలు, పేద గిరిజన గుడిసె వాసులు పాల్గొన్నారు.

# లైసెన్సు లేకుండా వ్యాపారం చేస్తే కఠిన చర్యలు

### ఇల్లందు మార్కెట్ కమిటీ నిఘా మార్కెట్ కమిటీ చైర్మన్

*కారేపల్లి నవంబర్ 19 ప్రభాతవార్త*

వ్యాపారస్తులు ఎవరైనా ట్రేడింగ్ లైసెన్సు లేకుండా పత్తి వ్యాపారం చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బి రాంబాబు అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి లో సోమవారం కారేపల్లి కామేపల్లి మండలాలకు సంబంధించి ట్రేడర్స్ తో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు అయితే ఈ సమావేశానికి కేవలం 8 మంది మాత్రమే హాజరయ్యారు. సమావేశాన్ని ఉద్దేశించి ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు మాట్లాడుతూ గ్రామాల్లో వ్యాపారం చేసే వ్యక్తులకు మార్కెట్ కమిటీ నిబంధనలు కనుగుణంగా లైసెన్సులు అందజేసేందుకే ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు ఇటు రైతులకు అటు వ్యాపారస్తులకు ఇబ్బందులు లేకుండా ఉండాలని



ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు రైతులను గుర్తించే క్రమంలో ఏవోల పర్యవేక్షణ ఉంటుందన్నారు. అయితే వ్యాపారస్తుల ప్రయోజనం కోసం సమావేశం ఏర్పాటు చేస్తే కేవలం 8 మంది రావడం... సరికాదన్నారు మార్కెట్ కమిటీ అనుమతులు లేకుండా గ్రామాల్లో వ్యాపారం చేయడం నేరమన్నారు. గ్రామాల్లోని పత్తి కొనుగోలు చేసే చిల్లర కాటాల వద్దకు మార్కెట్ కమిటీ సభ్యులు తనిఖీలు చేస్తారని అనుమతులు లేని వ్యాపారస్తులు కొనుగోలు చేస్తే కాటాలు సీజ్ వేయడంతో పాటు చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. సాగు చేసిన ప్రతి రైతుకు ప్రభుత్వం అందజేస్తున్న 500 రూపాయల బోనస్ ఇవ్వాలనేదే మార్కెట్ కమిటీ పాలకవర్గం ఉద్దేశం అన్నారు. ప్రతి రైతుకు ప్రభుత్వం అందించే మద్దతు ధర లభించాలని మా లక్ష్యం అని తెలిపారు సీసీ ఐ కొనుగోలు కేంద్ర వద్దకు లైసెన్సు లేకుండా ఎవరైనా వ్యాపారులు వస్తే వారి వాహనాలను సీజ్ చేయడమే కాకుండా కేసులు పెట్టాల్సి వస్తుందని తెలిపారు ఇప్పటివరకు మార్కెట్ కు 217 మంది రైతుల ద్వారా 5974 క్వింటాళ్ల 40 కేజీలు కొనుగోలు చేసినట్టు తెలిపారు ఎనిమిదో తారీకు లోపు కొనుగోలైన రైతులకు వారి ఖాతాల్లో పైకం జమ చేసినట్టు తెలిపారు. పత్తి కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గబ్రు గబురు నాయక్ బాబు సింగ్ ఇల్లందు మార్కెట్ కమిటీ కార్యదర్శి నరేష్ వ్యాపారస్తులు సురేంద్రమనియార్ నవీన్ సాయిరాం అశోక్ బూబ్ పాల్గొన్నారు

# పడకేసిన పారిశుధ్యం పట్టించుకోని పంచాయతీ

*కారేపల్లి నవంబర్ 19 ప్రభాతవార్త*

పలు గ్రామాల్లో ప్రత్యేకాధి కారుల పాలన పడకేసింది. ఒక్కో అధికారికి మూడు, నాలు గు పంచాయతీల బాధ్యతలను అప్పగించడం, వారు చుట్టపు చూపుగా గ్రామాలకు రావడంతో పంచాయతీల పాలన అస్తవ్యస్థంగా మారిపోయింది. మిషన్ భగీరథ పైపులైన్ల లీకేజీలు, చేతిపంపులు మరమ్మతులకు నోచుకోకపోవడం, పారిశుధ్యంపై పర్యవేక్షణ కొరవడడంతో ప్రజలు సమస్యలతో సతమతమవుతున్నారు. ప్రత్యేకాధికారుల పాలన కు ముందు పంచాయతీ ఖాతాల్లోని నిధుల లేమితో అభివృద్ధి పనులు కుంటూ పడ్డాయి ఇప్పుడు పంచాయతీల ఖాతాల్లో పైసా కూడా లేదు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి కొన్ని నెలలుగా నిధులు జమకావడం లేదు. దీనికి సంబంధించిన



వివరాలు ఇలా ఉన్నాయిసింగరేణి మండలంలో మేజర్ గ్రామపంచాయతీ అయినా భాగ్యనగర్ తండా గ్రామంలో పారిశుధ్యం అధ్వాన్నంగా మారింది రహదారి మార్గాలపై చెత్తాచెదారం కనపడుతున్నాయి. ఇకపోతే గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుటి డ్రైనేజీ కాలువ లో పూడిక చేరుకుంది. డ్రైనేజీ పూర్తిగా మురికి నీరుతో దుర్వాసన వెదజల్లుతూ ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ఇకపోతే రహదారి మార్గాల్లో చెత్త తీసుకెళ్లేందుకు ట్రాక్టర్ రావడంలేదని పలువురు ఆరోపిస్తున్నారు . అదేవిధంగా లావుడియా తండా గ్రామానికి వెళ్లే రహదారి మార్గం సమీపంలో విద్యుత్ మోటర్ కాలిపోవడంతో 15 రోజులుగా నీరు రావటం లేదని స్థానికులు తెలిపారు. పంచాయతీ నందు అడుగడుగునా పారిశుధ్యం లోపించినట్లుగా రహదారులను పరిశీలిస్తేనే అర్థమవుతుంది. పంచాయతీ నందు గతంలో పనిచేసిన పంచాయతీ కార్యదర్శి బదిలీపై వెళ్లగా అంజయ్య అనే కార్యదర్శి విధులు చేపట్టి సెలవుపై వెళ్ళాడు కాగా. ఉసిరికాయలపల్లి గ్రామ పంచాయతీకి చెందిన నెహ్రూ అదనపు బాధ్యతలు చేపట్టారు. పారిశుధ్య చర్యలు నీటి సమస్య డ్రైనేజీ పూడిక తొలగించే విధంగా చర్యలు తీసుకోకపోతే పరిస్థితి చేయిదాటి పోయే ప్రమాదం ఉందని గ్రామీణులు ఆంధోళన వ్యక్తం చేస్తున్నారు.

# అర్ధనారీశ్వరునికి శివలింగాభిషేకం

*వైరా, నవంబర్18,ప్రభాతవార్త:*

వైరాలోని సాయినగర్‌లో ఉన్న షిరిడి సాయి మందిరంలో కార్తీకమాసం మూడో సోమవారం అర్ధనారీశ్వరుని అలంకారంతో భక్తులకు కనువిందు చేసిన వివలింఆనికి అభిషేకం సోమవారం భక్తుల స్వహస్తాలతో ఘనంగా నిర్వహించారు. మందిర అర్చకులు ఆశిష్‌పాండే భక్తులకు వివరిస్తూ పార్వతీపరమేశ్వరులు ఒకటిగా ఉండడాన్ని అర్ధనారీశ్వరం అని పురాణాల్లో చెప్పబడిందని కాలి బొటన వేలి వరకు సమానంగా అంటే నిలువుగా చెరిసగముగా ఉన్న మగ ఆడ రూపాలు ఒకటిగా ఉండడం అర్ధ(సగమై) నారి(స్త్రీ) ఈశ్వర(సగమైన పురుషుడు)(కలిగి ఉన్న రూపం) అవుతుంది . తల ఆలోచనకి పాదం ఆచరణకి సంకేతాలు అయితే పార్వతీ



పరమేశ్వరులు తల నుండి కాలి వరకు సమముగా నిలువుగా ఉంటారంటే ఇద్దరి ఆలోచనలు ఒకటే అన్న మాట అని అరమని లోకములో భార్యభర్తలు అన్యోన్యంగా తప్పు అయిన ఒప్పైనా ఆలోచనలోను కర్మలలోను కార్యాలలోను నిర్ణయాలలోను నిర్మాణాల్లోను ఒకటిగా చెరిసగముగా ఉండాలని హిందూ పురాణాలు అర్ధనారీశ్వరాన్నిన చూపడం జరిగిందని తెలిపారు. పరమేశ్వరుని అంబికను ఏక భావంతో భక్తితో సేవించాలని అప్పుడు అధిక సుఖం కలుగుతుందని తెలిపారు. ఈ అభిషేక కార్యక్రమంలో మందిర చైర్మన్ పొడపాటి నాగేశ్వరరావు, రాజేశ్వరి దంపతులు, కోశాధికారి లగడపాటి బోస్, లక్ష్మి దంపతులు, మాదినేని దుర్గాప్రసాద్, సునీత దంపతులు, రంగా సత్యనారాయణ, వాసవి, యన్నం నాగేంద్రరావు, మాణిక్యమ్మ, బొగ్గవరపు రామారావు, సునీత, రాయపూడి వెంకటేష్, రజిని, వై.బుచ్చి రామారావు, శ్రీదేవి దంపతులు, చెరుకూరి వెంకటేశ్వరరావు, ఏలూరు నర్సింహారావు, లోకా రమాదేవి తదితరులు అభిషేకంలో పాల్గొన్నారు.

### తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా తోడేటి - మహిళా విభాగం కార్యదర్శిగా అనుముల

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా గోదావరిఖనికి చెందిన తోడేటి శంకర్ గౌడ్, మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శిగా అనుముళ కళావతి నియమితులయ్యారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ వీరి నియామకాన్ని ప్రకటించారు. అదేవిధంగా జిల్లా కార్యదర్శిగా బొడ్డు రవీందర్, రామగుండం నియోక వర్గ కన్వీనర్‌గా పిడుగు కృష్ణ, కార్పొరేషన్ అధ్యక్షునిగా జక్కుల తిరుపతిలను నియమిస్తున్నట్లు తెలిపారు. వారికి నియామక ఉత్తర్వులు అందజేసినట్లు శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్ర సాధన కోసం ఎన్నో పోరాటాలు చేసి ఉద్యమకారులను గుర్తించి నియమించడం పట్ల నియమితులైన వారు రాష్ట్ర చైర్మన్ శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఫోరం చేసే ప్రతి కార్యక్రమంలో భాగస్వామ్యులవుతామని, ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తామని అన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

# ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్చక కుటుంబాలకు వర్తింప చేయాలి

### 22వ తేదీన వన సమారాధన

### అర్చకుల సంఘం అధ్యక్షులు కొత్తలంక కైలాస శర్మ...

*కారేపల్లి నవంబర్ 19: ప్రభాతవార్త*



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్చక కుటుంబాలకు వర్తింపచేయాలని నాలుగు మండలాల పురోహితుల సంఘం అధ్యక్షులు కొత్తలంక కైలాస్ శర్మ తెలిపారు. మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి కోట మైసమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో సోమవారం అధ్యక్షులు మాట్లాడుతూ కార్తీక మాసం సందర్భంగా ఈనెల 22వ తేదీన వన సమారాధన కార్యక్రమాన్ని సింగరేణి మండల పరిధిలోని భీక్యాతండా సమీపంలో గల అజ్మీర్ బిచ్చనాయక్ మామిడి తోటలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం పురోహితులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని వారి సంక్షేమం కోసం మరిన్ని నిధులు కేటాయించాలని కోరారు. పవిత్ర కార్తీక మాసంలో అర్చకులు కుటుంబ సభ్యులతో కలిపి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.. ఈ వన సమారాధన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అర్చకులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించి పరిష్కారం దిశగా నిర్ణయించడం జరుగుతుందన్నారు. ఈ వన సమారాధన కార్యక్రమాన్ని కారేపల్లి, కామేపల్లి, రఘునాధపాలెం, గార్ల మండలాలతోపాటు పరిసర మండలాల అర్చకులు కూడా భారీ సంఖ్యలో కుటుంబ సభ్యులతో హాజరై విజయవంతం చేయవలసిందిగా కోరారు.

# ఘనంగా నాగండ్ల జగన్ పుట్టినరోజు వేడుకలు



*కారేపల్లి: నవంబర్ 19 ప్రభాతవార్త*

కారేపల్లి మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగండ్ల జగన్ పుట్టినరోజు వేడుకలు సోమవారం ఖమ్మం జిల్లా డిసిసి కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్, డిసిసి ప్రెసిడెంట్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వర్ రావులు కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మహిళ ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల ,జిల్లా నాయకులు బాణోత్ రామ్మూర్తి, మండల నాయకులు ,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాంకుడోత్ నరేష్, అజ్మీర వీరు, వైరా నియోజకవర్గ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో మధు విదానయలయం వైరా విద్యార్థి ప్రతిభ

*వైరా, నవంబర్18,ప్రభాతవార్త:*



ఈ నెల16 నుండి 18 వరకు మెదక్ జిల్లా చేగుంటలోజరిగిన బాలుర అండర్ 14 రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా జట్టు ప్రథమస్థానంలో నిలిచి విజయకేతనం ఎగరవేసింది. మధు విద్యాలయం, వైరా నందు 9వ తరగతి చదువుతున్న తాళ్లూరి రామ్‌చరణ్ జట్టుకు వైస్ కెప్టెన్‌గా వ్యవహరించడమే కాక, జట్టును విజయ పథంలో నడిపాడు. మధు విద్యాలయం, వైరా యాజమాన్యం, తాళ్లూరి రామ్‌చరణ్‌నకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అదేవిధంగా టిఎస్ఎన్.చారి జట్టుకు కోచ్‌గాను, టీమ్ మేనేజర్‌గాను వ్యవహరించి జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు.

## ముగిసిన రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలు

### క్రీడలను ప్రోత్సహిస్తున్న ఎమ్మెల్యే దంపతులు



సత్తుపల్లి నవంబర్ 18 ప్రభాత వార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లి జేవిఆర్ డిగ్రీ కళాశాలలో ఆశా స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో ఆశా మెమోరియల్ రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలు ఎనిమిదో తేదీన ఎమ్మెల్యే దంపతులు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది ఆశ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ రాష్ట్రస్థాయిలో ఏర్పాటుచేసిన ఈ టోర్నమెంట్ కు రాష్ట్ర నలుమూలల నుంచి 16 టీములు హాజరు కాగా జె.వి.ఆర్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో 11 రోజులు పాటు



జరిగిన ఈ క్రీడలకు హాజరైన క్రీడాకారులకు డాక్టర్ మట్టా దయానంద యువసేన బాధ్యులు బత్తుల భరతు మల్లూరు దిలీప్ అజయ్ ప్రశాంత్ తదితరులు క్రీడాకారులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా భోజనం వాస్తవకార్యాలను ఏర్పాటు చేయడమే కాకుండా 11 రోజులు పాటు ఈ క్రీడా మైదానంలో జరిగిన ఈ టోర్నమెంట్ కు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే తిలకించిన తిలకించిన వారికి సైతం అసౌకర్యం కలక్కుండా అన్ని ఏర్పాట్లు దగ్గరుండి మట్ట యువసేన బాధ్యులు తీసుకోవడం జరిగింది ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ ఆశ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద్ విజయకుమార్లు నిత్యం ప్రజా సేవ చేయటంతో పాటు వైద్య రంగంలో సైతం ప్రజలకు అమూల్యమైన సేవలు అందిస్తూ ప్రజల ఆశీస్సులు పొందుతూ వస్తున్న వీరు క్రీడల పట్ల యువకులు ముందుకు సాగాలని ఆశా స్వచ్ఛంద సంస్థ తరఫున రాష్ట్రస్థాయిలో క్రికెట్ టోర్నమెంట్ ని ఏర్పాటు చేయడం పట్ల పలువురు ఎమ్మెల్యే దంపతులను అభినందిస్తున్నారు రాష్ట్రస్థాయిలో ఏర్పాటుచేసిన ఈ క్రికెట్ టోర్నమెంట్లో మొదట బహుమతి కింద 50వేల రూపాయలు రెండో బహుమతి కింద 30 వేల రూపాయలు ఆశా స్వచ్ఛంద సంస్థ ముందుకు వచ్చి ఇవ్వటం పట్ల ఎమ్మెల్యే దంపతులు ను సైతం ఈ సందర్భంగా పలువురు అభినందిస్తున్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా రాష్ట్రస్థాయిలో క్రికెట్ పోటీలను ఏర్పాటు చేసియువకులను ప్రోత్సహించి క్రికెట్ లో గెలిచిన క్రీడాకారులకు మంచి నగదు బహుమతులు ఇవ్వటాన్ని రాష్ట్ర స్థాయి నుంచి హాజరైన క్రీడాకారులు ఎమ్మెల్యే దంపతులను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు సత్తుపల్లిలో 11 రోజులు పాటు నిర్వహించిన ఈ రాష్ట్రస్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలు క్రీడా ప్రాభంజనాన్ని తలపించినట్లుగా అయింది

## ఐటిడిఏ రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం

భద్రాచలం, ప్రభాతవార్త :

పుట్టుకతోనే నిమ్ము వ్యాధితో బాధపడుతున్న చంటి పాపకు వైద్యం చేయించుకోవడానికి ఐటీడీఏ రిలీఫ్ ఫండ్ నుంచి ఆర్థిక సహాయం అందించడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం తన ఛాంబర్ లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం మండలం ఏఎస్ఆర్ కాలనీకి చెందిన ఎస్. రాధ తన బిడ్డ పుట్టుకతోటే నిమ్ము వ్యాధితో బాధపడుతుందని, ఐటీడీఏ పీవోకు విన్నవించగా చంటి పాప వైద్యానికి ఐటీడీఏ రిలీఫ్ ఫండ్ నుంచి రూ.25 వేల చెక్కును అందించి చంటి పాపకు సరియైన వైద్యం చేయించాలని ఆమెకు పిఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి యస్ఓ భాస్కరన్ పాప యొక్క తల్లి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బాలోత్సవంలో బాల భారతి విద్యార్థుల ప్రతిభ



తల్లాడ, నవంబర్ 18, ప్రభాతవార్త

మధిరలో ఈ నెల 15, 16వ తేదీలలో జరిగిన 27వ రామ భక్త సీతయ్య కళా పరిషత్ జాతీయ బాలోత్సవంలో స్థానిక బాలభారతి విద్యాలయం విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. సీనియర్ ఉపన్యాసం విభాగంలో ఎస్పి హిరణ్మయి (తల్లాడ) ప్రథమ బహుమతిని, జూనియర్ ఉపన్యాసం విభాగంలో కె. భవాని (మల్లవరం) ప్రథమ బహుమతిని, నీ సత్తా చాటుకో జూనియర్ విభాగంలో యజ్ఞ అవినాష్, సీనియర్ విభాగంలో మారుతి లక్ష్మీ నరసింహ ప్రోత్సాహక బహమతిని గెలుచుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, ఇంఛార్జి యాచమనేని శశాంక్‌లు అభినందించారు.

## సుశీలమ్మకు నివాళులర్పించిన ఎంపి



తల్లాడ, నవంబర్ 18, ప్రభాతవార్త

మండల పరిధిలోని నూతనకల్ కు చెందిన గణేశుల రవి మాతృమూర్తి సుశీలమ్మ ఇటీవల మృతిచెందగా సోమవారం ఖమ్మం ఎంపి రామసహాయం రఘురామరెడ్డి ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. ఆమె మరణానికి గల కారణాలను రవిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో దిరిశాల నరసింహారావు, శీలం కోటారెడ్డి, కొమ్మినేని వెంకటేశ్వర్లు, మీర్జామైబు, బండి బాల శౌరి, పైడిపల్లి రవి, కళ్యాణపు నాగేశ్వరరావు, షేక్ యాకుబ్‌పాషా, కొత్త వెంకట గిరి మాజీ సర్పంచ్ దిరిశాల సత్యనారాయణ, నాయుడు అప్పారావు, గోగుల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డిఓ చొరవతో ధాన్యం దిగుమతికి సహకరించిన మిల్లర్లు

పెనుబల్లి, నవంబర్ 18, ప్రభాతవార్త



ఐకెపి కేంద్రాల ద్వారా సేకరించిన ధాన్యాన్ని స్థానిక మిల్లర్లు దిగుమతి చేసేందుకు ముందుకు రాకపోవడంతో ఆర్డిఓ ఎల్. రాజేంద్ర గౌడ్ చొరవతో రైతుల 252 క్వింటాళ్ళ ధాన్యాన్ని సోమవారం మిల్లర్లకు అప్పగించారు. పెనుబల్లి మండలంలోని మండాలపాడు గ్రామంలో ఐకెపి కేంద్రాల వద్ద రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని స్థానిక మిల్లర్లు దించుకోకపోవడంతో రైతులు ఐకెపి అధికారులు ఆర్డిఓకి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆర్డిఓ కల్పించుకుని మిల్లర్లను సంప్రదించి ధాన్యాన్ని దిగుమతి చేసుకునేలా చేసి సమస్యలను పరిష్కరించారు. గన్ని బ్యాగ్ల కొరత కూడా ఐకెపి కేంద్రాల్లో ఉందని ఆర్డిఓ దృష్టికి తేవడంతో అధికారులతో సంప్రదించి, సమస్యను పరిష్కరించారు. ఆర్డిఓ వెంట తహశీల్దార్ జి. ప్రతాప్, ఐకెపి ఏపిఓ నాగ పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## ఎమ్మెల్యే కూనంనేనిను కలిసిన మోదుగు బాలకృష్ణ



తల్లాడ, నవంబర్ 18, ప్రభాతవార్త

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావును బహుజన సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మోదుగు బాలకృష్ణ సోమవారం కొత్తగూడెం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మోదుగు బాలకృష్ణ సేవా కార్యక్రమాలు చేపట్టడం పట్ల ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో వైరా మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ పగడాల లచ్చిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వడ్డే రామారావు తదితరులున్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన రైతు సంఘం నాయకులు



తల్లాడ, నవంబర్ 18, ప్రభాతవార్త

మండల పరిధిలోని నూతనకల్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను తెలంగాణ రైతు సంఘం తల్లాడ మండల కమిటి సభ్యులు సందర్శించారు. రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను రైతు సంఘానికి తెలియపరిచారు. రైతు సంఘం జిల్లా నాయకులు శీలం సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ ఒక్కో బస్తాకు రూ. 40 కేజీల చొప్పున ధాన్యం కాటా వేయాల్సి ఉండగా 41 కేజీల పైన తూకం వేస్తున్నారని, ధాన్యం ట్రాన్స్‌పోర్ట్ అయిన తరువాత మిల్లర్లు తమ సొంత వే బిడ్డిపై తూకం వేసి 41 కేజీ రెండు వందల గ్రాముల చొప్పున లెక్కగట్టి సహకార సంఘం వారు పంపించిన రశీదుపై మిల్లర్లు కొట్టేసి తక్కువ ధాన్యం వచ్చినట్లు రాస్తున్నారు. ఈ విషయాలపై సివిల్ సప్లై అధికారితో రైతు సంఘం నాయకులు మాట్లాడిన ఫలితంగా సంబంధిత సమస్యను పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. సమస్యలన్నింటిని వెంటనే పరిష్కరించి రైతులకు న్యాయం చేయాలని లేని పక్షంలో రైతులందరిని సమీకరించి పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి నల్లమోతు మోహన్‌రావు, కళ్యాణపు కృష్ణయ్య, అయినాల రామలింగేశ్వరరావు, దారెల్లి కృష్ణయ్య, నరసింహారావు, కళ్యాణపు వీరయ్య, నాగేశ్వరరావు తదితరుల పాల్గొన్నారు.

## నేడు కామేపల్లిలో ఇందిరాగాంధీ జయంతి

కామేపల్లి, నవంబర్ 18 ప్రభాతవార్త:

కామేపల్లి లో స్వర్గీయ ఇందిరాగాంధీ జయంతిని మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం 10గంటలకు ఇందిరాగాంధీ విగ్రహం వద్ద నిర్వహిస్తున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి సోమవారం తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్ని గ్రామాల గ్రామ శాఖల అధ్యక్షులు, నాయకులు, పాల్గొనాలని కోరారు.

## కలెక్టర్‌కు బీజేపీ తరపున కృతజ్ఞతలు..

కూసుమంచి, నవంబర్ 18 (ప్రభాతవార్త):



రైతుల ఇబ్బందులు తెలుసుకుని వెనువెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు కూసుమంచి మండల బీజేపీ నాయకులు గుండా ఉపేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని పన్నెండు కేంద్రాలు రైతులకు అందుబాటులో ఉండేవిధంగా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ కిందిస్థాయి అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని భారతీయజనతా పార్టీ తరపున కోరుతున్నామని ఉపేందర్‌రెడ్డి తెలిపారు.

## పైపులైన్ లీక్..వృథాగా పోతున్న తాగునీరు



కూసుమంచి, నవంబర్ 18 (ప్రభాతవార్త) :

కూసుమంచి మండల పరిధి పాలేరు గ్రామంలో ప్రధాన రహదారి పక్కన మిషన్ భగీరథ పైపులైన్ లీకవడంతో తాగునీరు వృథాగా పోతుంది. పంచాయతీ అధికారులు, మిషన్ భగీరథ అధికారులు వెంటనే స్పందించి పైపు లైన్‌కు మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## సిటీ స్టైల్ జిమ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే తెల్లం



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం పట్టణంలోని ప్రధాన కూడలి అంబేద్కర్ సెంటర్ నందు సరికొత్త హంగులతో బెంగుళూరు స్థాయి అధునాతన పరికరాలతో అందుబాటులోకి వచ్చిన సిటీ స్టైల్ జిమ్‌ను ప్రొప్రైటర్ రామిరెడ్డి సమక్షంలో ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వ్యాయామ పరికరాలను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యేను ప్రొప్రైటర్ రామిరెడ్డి శాలువాతో సన్మానించి, దేవుని ప్రతిమతో కూడిన మెమొంటోని అందజేశారు. భద్రాచలం మండల నాయకులు రత్నం రమాకాంత్, లకావత్ వెంకటేశ్వర్లు, చాట్ల రవికుమార్, మామిడి పుల్లారావు, చిచ్చడి శ్రీరామ్మూర్తి,పిలక వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేదింటికి చేయూతగా సీఎం రిలీఫ్ ఫండ్




భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :

భద్రాచలం నియోజకవర్గ పరిధిలో ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన చర్ల, వెంకటాపురం మండలాలకు చెందిన బాధితులకు ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు ద్వారా మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .. పేదింటికి చేయూతగా సీఎం సహాయ నిధి అని అన్నారు. మల్లయ్యకు రూ.54 వేలు, సత్యావతి రూ.23,500, వెంకటేశ్వర్లు రూ.28,000లు మంజూరు మొత్తం రూ.1,05,500 విలువగల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేయడం జరిగిందని అన్నారు. ఎమ్మెల్యే వెంట భద్రాచలం మండల నాయకులు రత్నం రమాకాంత్,లకావత్ వెంకటేశ్వర్లు, చాట్ల రవికుమార్, మామిడాల పుల్లారావు, చిచ్చడి శ్రీరాంమూర్తి, పిలక వెంకటరెడ్డి పాల్గొన్నారు..

## జీళ్లచెరువు వెంకటేశ్వరాలయంలో పూజలు



కూసుమంచి, నవంబర్ 18 (ప్రభాతవార్త) :

కూసుమంచి మండలపరిధి చిన్నతిరుపతిగా పేరుగాంచిన జీళ్లచెరువులో కొలువైన వేంకటేశ్వరుని ఆలయంలో కాంగ్రెస్ నాయకులు కార్తీక సోమవారం పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారాన్ని పురస్కరించుకుని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయం ఇన్‌చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పంచాయతీ డీఈ వంశీ, కూసుమంచి మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. అర్చకుడు చిలకమర్రి జనార్ధన చార్యులు ప్రత్యేకంగా స్వామివారికి అభిషేకం చేశారు. దేవాలయం అభివృద్ధికోసం మంత్రి దృష్టికి తీసుకెళ్లి సహకరిస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెండ్ర అంజయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్, నాయకులు ఇంటూరి పుల్లయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు కొండా శ్రీనివాస్, కొండ మహిపాల్, ఇంటూరి ఉపేందర్, బెల్లం మురళి, ఇంటూరి మధు, ఇంటూరి కొండయ్య, నల్లమల కృష్ణయ్య, యువజన నాయకుడు గోపి, సింహాద్రి, ఐతగాని నాగేశ్వరరావు,ఏ లింగయ్య, లక్ష్మీనారాయణ, ఎం సత్యనారాయణ, పోటు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## అర్ధరాత్రి అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు...

### జాతి కోసం అలుపు ఎరుగని పోరాటం

కామేపల్లి, నవంబర్ 18 (ప్రభాతవార్త):




కొడంగల్ లగచర్ల విషయంలో గిరిజనుల భూముల జోలికొస్తే మరో ఉద్యమాన్ని సృష్టిస్తామని లంబాడ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు,సేవాలాల్ సేన నేత భూక్యా నాగేంద్రబాబు నాయక్ సోమవారం హెచ్చరించారు.కామేపల్లి ఎస్సై బి.సాయికుమార్ ఆధ్వర్యంలో పోలీసులు ముందస్తుగా నాగేంద్రబాబు నాయక్,నాగరాజులను అరెస్టు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కొడంగల్ నియోజకవర్గ గిరిజన లంబాడీల భూములను ఫార్మ కంపెనీల పేరుతో నిర్బంధంగా ప్రభుత్వం గుంజుకోవడాన్ని తీవ్రంగా ఖండిస్తూ లంబాడీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఛలో కొడంగల్ పిలుపునిచ్చిన సందర్భంగా ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులను అర్ధరాత్రి అరెస్టు చేయటం చాలా బాధాకరమన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా నాయకులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ బేషరతుగా వారిని విడుదల చేయాలని నాగేంద్రబాబునాయక్ డిమాండ్ చేశారు.

## 25న జాస్తిపల్లిలో అయ్యప్పల ఇరుముడి మహోత్సవం



కామేపల్లి, నవంబర్ 18 (ప్రభాతవార్త):

జాస్తిపల్లి గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవాలయంలో ఈ నెల 25న ఉదయం 7:18 నిమిషాలకు అయ్యప్పల ఇరుముడి మహోత్సవంను రాయల నరేష్ గురుస్వామి, రాయల వెంకటేశ్వర్లు గురుస్వామి ఆధ్వర్యంలో రాయల నాగయ్య గురుస్వామి సారథ్యంలో నిర్వహిస్తున్నట్లు కన్నెస్వామి రాయల వీరన్న స్వామి సోమవారం తెలిపారు. అయ్యప్ప భక్తులు, బంధుమిత్రులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. .మహోత్సవం విజయవంతం కొరకు ఇప్పటి నుండి అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తున్నట్లు వెల్లడించారు. " అయ్యప్ప దీక్షపరులు భక్తిశ్రద్ధలతో నిత్య పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు. . గత ఏడాది కంటే ఈ ఏడాది గ్రామంలో దీక్ష చేపట్టిన భక్తుల సంఖ్య కూడా ఘనంగా పెరిగింది.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

## రైతుల సమస్యలు ఉంటే చెప్పండి పరిష్కరిస్తా

నేలకొండపల్లి, నవంబర్ 18 (ప్రభాతవార్త):





రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఉన్నా తమకు తెలియచేస్తే వాటి పరిష్కారానికి తమ వంతు సహకారం అందిస్తామని ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ వెల్లడించారు. సోమవారం నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు నందు గల ధాన్యం కొనుగోలు కేంద్రంను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ట్రాక్టర్లతో రైతులు తీసువచ్చిన ధాన్యం తేమ శాతంను ఆయన పరిశీలించారు. రైతులతో ఆయన మాట్లాడారు. రైతుల సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన అధికారులకు చెప్పారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ కార్యాలయంను ఆయన సందర్శించి మార్కెట్ కమిటీ ఛైర్మన్ వెన్నపూసల సీతారాములును కల్సి పలు అంశాల గురించి చర్చించారు. వ్యవసాయ మార్కెట్ కార్యకలాపాల గురించి ఆయన అడిగి తెలుసుకున్నారు. ఆతర్వాత వ్యవసాయ అధికారులతో ఆయన మాట్లాడి కొనుగోలు కేంద్రంలో ఏర్పాట్ల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం, అనంతనగర్ గ్రామం వద్ద గల ప్రభుత్వ సాంఘిక సంక్షేమశాఖ గురుకుల బాలికల పాఠశాలను ఆయన సందర్శించారు. విద్యార్థినులతోను, ఉపాధ్యాయులతో ఆయన మాట్లాడారు. సమస్యలు ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకు వస్తే వెంటనే పరిష్కరిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి సిఐ సంజీవ్, నేలకొండపల్లి ఎస్సై పి.సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్‌కు అంతరాయం కల్గిస్తే చర్యలు తప్పవు

నేలకొండపల్లి, నవంబర్ 18 (ప్రభాతవార్త):



రోడ్ల పైన వాహనాలను అడ్డంగా పెట్టి ట్రాఫిక్‌కు అంతరాయం కల్గిస్తే కఠిన చర్యలు చేపడతామని నేలకొండపల్లి ఎస్సై పి.సంతోష్ హెచ్చరించారు. సోమవారం నేలకొండపల్లి నందు విలేకరులతో ఎస్సై పి.సంతోష్ మాట్లాడుతూ వాహనాలు లారీలు, ట్రాక్టర్లు, కార్లు, ద్విచక్రవాహనాలు రోడ్డుకు అడ్డంగా నిలపడం వలన ప్రమాదాలకు కారణం అవుతున్నాయని ఆయన చెప్పారు. వాహనాలు నడిపే వారు డ్రైవింగ్ విషయంలో జాగ్రత్తలు పాటించాలని ఆయన చెప్పారు. మద్యం మత్తులో వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు గురై కుటుంబానికి దు:ఖాన్ని కల్గించవద్దని ఆయన తెలిపారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

కూసుమంచి, నవంబర్ 18 (ప్రభాతవార్త) :



కూసుమంచి మండల పరిధి జీళ్లచెరువు గ్రామపంచాయతీ శివారు గ్రామం గోపాలరావుపేటలో సీసీ రహదారుల నిర్మాణానికి కాంగ్రెస్ నాయకులు శంకుస్థాపన చేశారు. సోమవారం వారు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు ఉపాధి నిధులనుంచి మంజూరైన రూ.30లక్షల నిధుల పనులకు నాయకులు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా జీళ్లచెరువు పంచాయతీకి రూ 19.50లక్షలు, గోపాలరావుపేటకు రూ.10.50లక్షలు మంజూరైనట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని గ్రామాలలో అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్, నాయకులు ఇంటూరి పుల్లయ్య, పెండ్ర అంజయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు కొండా శ్రీనివాస్, బత్తుల కన్నయ్య, ఇంటూరి ఉపేందర్, బెల్లం మురళి, ఇంటూరి మధు, ఇంటూరి కొండయ్య, నల్లమల కృష్ణయ్య, యువజన నాయకుడు గోపి, సింహాద్రి, పోటు వెంకటేశ్వర్లు, గుగ్గిళ్ల మాధవవారి పాల్గొన్నారు.

# ఖమ్మంలో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు

**ఖమ్మం కార్పొరేషన్, నవంబర్ 18, ప్రభాతవార్త**

ఖమ్మం జిల్లాలో సోమవారం రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ అధికారులు, పలు ఆహార తయారీ కేంద్రాలు, అల్లం వెల్లుల్లి స్టోరేజ్, విక్రయ కేంద్రాలు, స్వీట్ తయారీ కేంద్రాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్, జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి. జ్యోతిర్మయి ఆధ్వర్యంలో టాస్క్ ఫోర్స్ ఫుడ్ ఇన్స్పెక్టర్స్ పి. రోహిత్ రెడ్డి, పి. స్వాతి, పి. మనోజ్ కుమార్, బి. రతన్ రావులతో కూడిన బృందం ఖమ్మం పట్టణంలో రిక్కా బజార్‌లోని మ్యాజిక్ అల్లం, వెల్లుల్లి తయారీ కేంద్రంలో ఆకస్మిక తనిఖీలు జరపగా, తనిఖీల్లో పలు ఉల్లంఘనలు బయటపడ్డాయి. ఎఫ్.ఎస్.ఎస్.ఏ.ఐ లైసెన్స్ లేకుండా తయారీ, స్టోరేజ్, విక్రయ యూనిట్ చట్ట బద్ధమైన లైసెన్స్ లు లేకుండా బిజినెస్ జరుపుతున్నందున, అల్లం వెల్లుల్లి మిశ్రమాల యొక్క బాటిల్స్ పై లేబుల్ లోపాలు బ్యాచ్ నంబర్, ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ లోగో తయారీ, రీప్యాకింగ్, చిరునామా సరైన వివరాలు లేనందున, నిర్వహణ లోపాలు నిల్వ ప్రాంగణం అపరిశుభ్రంగా ఉండటం, అల్లం వెల్లుల్లి పేస్ట్‌ను డిటర్జెంట్లు, ఫినాయిల్ వంటి రసాయనాల పక్కనే నిల్వ చేయడం వల్ల అల్లం వెల్లుల్లి తినే ఆహార పదార్థాలు డిటర్జెన్సీ ఫినాయిల్ వంటి కెమికల్స్ తో క్రాస్ కంటామినేషన్ జరగడం, అది నకిలీ పేస్ట్ అని అనుమానం, పేస్ట్‌లో దుర్గంధం ఉండటం, అతి తక్కువ ధరకు రిటైలర్లకు విక్రయం చేయడం, తద్వారా నాణ్యతా లోపాలు, కల్తీ అల్లం, వెల్లుల్లి పేస్ట్ గా అనుమానించి నమూనాలు సేకరించి, లక్ష 32 వేల విలువగల 960 కేజీల అల్లం, వెల్లుల్లి మిశ్రమాన్ని సీజ్ చేయడం జరిగింది. సేకరించిన నమూనాలను పరీక్ష కోసం ప్రయోగశాలకు పంపిస్తున్నామని వారు అధికారులు తెలిపారు. చర్చ్ కాంపౌండ్ లో గల



విజయలక్ష్మి పిండి వంటలలో పూర్తిగా అపరిశుభ్రంగా ఉన్న వంట గదిలో ఆహార పదార్థాలు తయారు చేయడం, క్యాన్సర్ కారకాలైనటువంటి రసాయన రంగులను అధిక మోతాదులలో స్వీట్లలో ఉపయోగించడం, బ్యాచ్ నెంబర్ మ్యానుఫ్యాక్చరింగ్ డేట్, లైసెన్స్ నెంబర్ లేనటువంటి 6,550 రూపాయల విలువ గల మిస్ బ్రాండెడ్ పిండి వంటలను, పచ్చళ్లను, ఇతర దుమ్ము, ధూళి అపరిశుభ్ర వాతావరణంలో ఉన్న ఆహారాలను గుర్తించి అక్కడికక్కడే ధ్వంసం చేసి, పలు అనుమానిత శాంపిల్లను సేకరించి పరీక్ష నిమిత్తం తరలించడం జరిగింది. నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారం చేస్తున్నందుకు గాను వారికి నోటీసులు, ఇంప్రూవ్మెంట్ నోటీసులు జారీ చేయడం జరిగింది. అలాగే మయూరి బజార్లో గల హరి స్వీట్ హోమ్ లో తనిఖీ చేయగా పూర్తిగా అపరిశుభ్ర వాతావరణంలో తయారీ నిర్వహించడం, అధిక మోతాదులో రసాయన రంగులను వాడడం, ఎక్స్పైర్ కలర్ స్పేస్ టాపింగ్ క్రీమ్స్, మిల్క్ మిస్టర్ క్రీమ్, ఇతర పదార్థాలు సుమారు 6950 రూపాయలు ఆహార పదార్థాలను గుర్తించి అక్కడికక్కడే ధ్వంసం చేసి ఫుడ్ సేఫ్టీ ఆక్ట్ చట్టానికి విరుద్ధంగా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నందుకుగాను నోటీసులు జారీ చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ఆహార భద్రతా టాస్క్ ఫోర్స్ అధికారులు ఆహార నాణ్యత, ఆహార పరిరక్షణ మీద తీవ్ర హెచ్చరికలు చేశారు. ఖమ్మం పట్టణంలోని కొందరు వ్యాపారులు తాము తయారుచేసి, విక్రయించే ఆహార పదార్థాలలో అధిక మోతాదులో రంగులు వినియోగించడం, అనారోగ్యకరమైన పరిసరాలలో ఆహార పధార్థాలు తయారు చేయడం, ప్రమాదకరమైన రంగులను ఉపయోగించడం, గడువు ముగిసిన ఆహార పదార్థాలను విక్రయించడం, మిస్ బ్రాండింగ్ ఐటమ్స్ ని కొంతమంది అవగాహన లేక అది తక్కువ సమయంలో అధిక లాభార్జన కోసం ఆహారాన్ని కల్తీ చేయడం వంటి చర్యలు ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలోకి నెడుతున్నాయని గుర్తించారు. ఇంకా ఆహార తయారీలో కీటకాలు, దుమ్ము, బూజు వంటి నాణ్యతా లోపాలున్న ముడి పదార్థాలను ఉపయోగించడం, వంట నూనెలను పదేపదే మరిగించడం వంటి చర్యలు అల్సర్, క్యాన్సర్ వంటి ప్రమాదకర వ్యాధుల వ్యాప్తికి దారితీసే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్లో, ఆహారం విక్రయించే వ్యాపారులు ప్రజలకు సురక్షిత ఆహారం అందించేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పలు నోటీసులు జారీ చేశారు. నిబంధనలు పాటించని, అనుమతులు లేకుండా కార్యకలాపాలు నిర్వహిస్తున్న వ్యాపారాలపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని, అవసరమైతే సీజ్ చేస్తామని రాష్ట్ర టాస్క్ ఫోర్స్ టీం హెడ్ వి. జ్యోతిర్మయి తెల్పిచెప్పారు. ప్రజల ఆరోగ్యం రక్షణ కోసం తెలంగాణ ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ కఠిన చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉందని, వ్యాపారులు నిబంధనలు పాటిస్తూ బాధ్యతతో వ్యవహరించాలని రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్ అయిన వి. జ్యోతిర్మయి, టాస్క్ ఫోర్స్ అధికారులు సూచించడం జరిగింది.



## కాల్ సెంటర్ ఫిర్యాదులను డిజిటలైజ్ చేయాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ధాన్యం**

**పత్తి కొనుగోళ్లలో ఫిర్యాదుల నమోదుకు 1077కు కాల్ చేయాలి**

**కాల్ సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, నవంబర్ 18, ప్రభాతవార్త**

కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన కాల్ సెంటర్ కు వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు డిజిటలైజ్ చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ లో ఉన్న కాల్ సెంటర్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కాల్ సెంటర్ లో నమోదైన ఫిర్యాదుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే, ధాన్యం కొనుగోలు, పత్తి కొనుగోలులో ప్రజలకు, రైతులకు ఏదైనా సమస్యలు ఉంటే కాల్ సెంటర్ టోల్ ఫ్రీ నెంబర్ 1077 కు ఫోన్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలని, ఆ ఫిర్యాదులను సత్వరం పరిష్కరించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. 1077 కు వచ్చే ప్రతి ఫిర్యాదులను డిజిటలైజేషన్ చేసి ప్రతిరోజు నివేదిక అదనపు కలెక్టర్ కు అందించాలని కలెక్టర్ అన్నారు. కాల్ సెంటర్ కు వచ్చే ఫిర్యాదుల సత్వర పరిష్కారం లభించేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీలలో జిల్లా కలెక్టర్ వెంట స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, కాల్ సెంటర్ ఇంచార్జ్ రజిత, అధికారులు, తదితరులు ఉన్నారు.

# సీసీఐ కేంద్రాల్లోనే పత్తిని విక్రయించుకోండి

**రైతులకు సిసిఐ వరంగల్ బ్రాంచ్ మేనేజర్ పిలుపు**

**ఖమ్మం పత్తి మార్కెట్‌ను సందర్శించిన అర్జున్ దవే**

**ఖమ్మం ప్రభాతవార్త, ప్రత్యేక ప్రతినిధి**

పత్తి రైతులు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వారి నాణ్యత ప్రమాణాలకు లోబడి సీసీఐ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించుకోవాలని తద్వారా రైతులు ప్రభుత్వ మద్దతు ధరను పొందగలుగుతారని సిసిఐ వరంగల్ బ్రాంచ్ మేనేజర్ అర్జున్ దవే పిలుపునిచ్చారు. ఆయన సోమవారం ఖమ్మం వ్యవసాయ మార్కెట్ లోని పత్తి కొనుగోలు యార్డులో ప్రత్యేకంగా పర్యటించి పత్తి క్రయవిక్రయాలపై రైతులతో ఆయన మాట్లాడారు. 12 శాతం తేమ, సీసీఐ ఇతర నాణ్యత ప్రమాణాలకు సరిపడా పత్తిని సిద్ధం చేసుకుని మద్దతు ధరకు విక్రయించుకుంటే రైతులు నష్టపోకుండా ఉంటారని ఆయన సూచించారు. అలా గాకుండా తేమశాతం ఎక్కువగా ఉండి నాణ్యత తక్కువగా ఉండి ఆ పత్తిని ప్రైవేటు వ్యాపారులు కొనుగోలు చేసినట్లయితే సరైన ధర రాక రైతులు నష్టపోతారని ఆయన అన్నారు. సీసీఐ కొనుగోలు కేంద్రాల్లోనే వీలైన కాడికి పత్తిని అమ్ముకుంటే ప్రైవేట్ వ్యాపారుల చేతిలో మోసపోతున్నామని రైతులు ఇబ్బంది పడే అవసరం ఉండదని ఆయన పేర్కొన్నారు. ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో పత్తి క్రయవిక్రయాలు



శుక్రవారం నుండి ఆదివారం వరకు వరుసగా మార్కెట్ కు సెలవులు అనంతరం సోమవారం పత్తి మార్కెట్ తిరిగి ప్రారంభమైంది. ఇటీవల పత్తి రైతులకు ప్రైవేటు వ్యాపారుల ద్వారా సరైన ధర లభించడం లేదని అంశంపై వివిధ విపక్ష పార్టీలు ఆరోపించడం, మార్కెట్లో రైతును మోసం చేస్తే సహించేది లేదంటూ అటు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హెచ్చరించడం, ఆ తర్వాత జిల్లా కలెక్టర్ పత్తి మార్కెట్ ను సందర్శించి ఎవరైనా పత్తి కొనుగోలు విషయంలో రైతులకు నష్టం చేకూర్చే విధంగా వ్యవహరించి ఉంటే వారికి నోటీసులు ఇవ్వాలని ఆదేశించడం కొందరు వ్యాపారులకు నోటీసులు వెళ్లడం కూడా జరిగింది. తాము పత్తి కొనుగోలు చేసినందుకే తమకు నోటీసులు పంపడం అన్యాయం అంటూ నోటీసులు అందుకున్న వ్యాపారులు కూడా తాము కొనుగోళ్ల విషయంలో ఆందోళనకు దిగుతామని కూడా ప్రకటన చేసిన నేపథ్యంలో సోమవారం సిసిఐ వరంగల్ బ్రాంచ్ మేనేజర్ మార్కెట్ ను సందర్శించడం రైతులకు పలు సూచనలు చేయడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

# దరఖాస్తులను పరిశీలించి పథకాలు అందేలా చూస్తాం

**-ఐటిడిఏ పీవో బి.రాహుల్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

ఐటీడీఏ సమావేశ మందిరంలో సోమవారం ఏర్పాటుచేసిన గిరిజన దర్బార్లో వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి అర్జీలు స్వీకరించి, తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందే విధంగా సంబంధిత యూనిట్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటిడిఏ పీవో బి.రాహుల్ ఆదేశించారు. ఎక్కువ శాతం దరఖాస్తులు పోడు భూముల సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, ట్రైకార్ ద్వారా అందించే సబ్సిడీ రుణాల కొరకు, కొత్తగా ఏర్పాటు చేసే మత్స్యకార సొసైటీల అనుమతి కొరకు, వ్యవసాయానికి సంబంధించి కరెంటు, బోరు, మోటారు కొరకు, గిరిజన గ్రామాలలో విద్యుత్ సౌకర్యం కల్పించుట కొరకు, మరియు జీవనోపాధి పెంపొందించుకోవడానికి వ్యక్తిగత రుణాలు ఇప్పించుట కొరకు, ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉపాధి పొందుటకు శిక్షణలు ఇప్పించుట కొరకు, దీర్ఘకాలిక రోగాలకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సహాయం ఇప్పించుట కొరకు, మరియు కళ్యాణ లక్ష్మి, రైతు బంధు, ఒంటరి మహిళ లకు ఆర్థిక సహాయం ఇప్పించుట కొరకు, కిరాణా షాపులు, ఫ్యాన్సీ స్టోర్ లు, పెట్టుకోవడానికి బ్యాంకు ద్వారా రుణాలు



ఇప్పించుట కొరకు, గిరిజన గ్రామాలలో మంచినీటి సౌకర్యం కల్పించుట కొరకు గిరిజనులు అర్జీలు పెట్టుకున్నారని ఆయన అన్నారు. గిరిజన దర్బార్ లో వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్ ద్వారా ప్రత్యేక రిజిస్టర్లో నమోదు చేసి, అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు విడతల వారీగా ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందించడానికి చర్యలు చేపడుతున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ జనరల్ డేవిడ్ రాజ్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజీ, ఎస్ డి సి రవీంద్రనాథ్, ఆర్సిఓ గురుకులం నాగార్జున రావు, ఏవో రాంబాబు, ఎస్.ఓ, భాస్కరన్ ,ఏపీఓ పవర్ ఏఈ మునీర్ పాషా, డిటిఆర్ఓఎఫ్ లక్ష్మీనారాయణ, కొండరెడ్ల విభాగం అధికారి మనిధర్, మిషన్ భగీరథ ఏఈఈ నారాయణ రావు, మేనేజర్ ఆదినారాయణ, జేడీఎం విభాగం మణికుమారి, హెచ్ఇ లింగా నాయక్, వివిధ విభాగాలకు జీసీసీ మేనేజర్ జయరాజ్, ఐసిడిఎస్ సూపర్వైజర్ అనసూర్య, తదితరులు పాల్గొన్నారు.